


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## హిమంతకు అభినందనలు



అస్సాం ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసి, ఎన్డీయేకు అద్భుతమైన హ్యాట్రిక్ సాధించిన హిమంత బిశ్వశర్మకు హృదయపూర్వక అభినందనలు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో అస్సాం ప్రజలకు సేవచేస్తూ, వికసిత్ భారత్ దార్శనికతకు దోహదపడే మంత్రివర్గ సభ్యులందరికీ విజయవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని కొనసాగించినందుకు హృదయపూర్వక అభినందనలు.

– సీఎం చంద్రబాబు నాయుడు


అసోం రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సరదాగా సంభాషించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రే గౌహతి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలతో చంద్రబాబును స్వాగతించారు.

# ప్రతీ కుటుంబానికి సంక్షేమం

**రోడ్ల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలి**

**జలహారతి పనులను మ్యాపింగ్ చేయాలి - ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**

2



### ఏపీకి మరోసారి జాతీయ అవార్డులు

- చిత్తూరు జిల్లాకు రెండు పురస్కారాలు
- కందులవారిపల్లె, కాణిపాకానికి గుర్తింపు
- 23 నెలల్లో 19 అవార్డులతో రికార్డ్

- వివరాలు 7లో..



### 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తి

- అమరావతి రైతులకు 89 శాతం రిజిస్ట్రేషన్ పూర్తిచేశాం
- రాజకీయ దురుద్దేశంతోనే వైసీపీ రాద్ధాంతం
- వారంలో ఎమ్మెల్యే క్వార్టర్లను జీఏడీకి అప్పగిస్తాం
- వేగవంతంగా రోడ్లు, భవనాలు, ఇతర పనులు
- రాజధాని పర్యటనలో మంత్రి నారాయణ

8



### రబీ ధాన్యం సేకరణలో రికార్డ్

పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

5

### అమరావతిపై కుట్రలు ఆపండి

నాడు రైతులపై అరాచకాలు మరిచిపోలేదు: కొల్లు రవీంద్ర



7



### కొత్త జిల్లాల్లో జైళ్లకు ప్రతిపాదనలు

- రిహ్యాబిలిటేషన్, డీ అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు
- ఉపయోగంలో లేని వాటికి మరమ్మతులు
- ఎన్‌డీపీఎస్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు
- జైళ్ల శాఖ అధికారులతో హోంమంత్రి సమీక్ష

- వివరాలు 4 లో..



### సూర్యలంక బీచ్‌కు మహర్దశ

- బాపట్ల తీరానికి అంతర్జాతీయ మెరుగులు
- సినీ షూటింగ్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తాం
- మంత్రి కందుల దుర్గేష్


- వివరాలు 7 లో..



### రొయ్యల ఫీడ్ ధరల పెంపు సరికాదు

- ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ చేశాం
- రైతులకు న్యాయం జరిగేలా చర్యలు
- నేడు ఫీడ్ తయారీ సంస్థలతో సమావేశం
- మంత్రి అచ్చెన్నాయుడు

- వివరాలు 5 లో..






## ఈ టేకాఫ్‌ను ఊహించగలరా?

- ఆసక్తి రేకెత్తిస్తోన్న ఐటీ మంత్రి లోకేష్ పోస్ట్
- పుట్టపర్తిలో స్టెల్త్ విమానాల తయారీ కేంద్రం
- చంద్రబాబు-లోకేశ్ సాధించిన చారిత్రక విజయం

2

# ప్రతీ కుటుంబానికి సంక్షేమం

- రోడ్ల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలి
- జలహారతి పనులను మ్యాపింగ్ చేయాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిని ఉపయోగించుకుని పేద, మధ్య తరగతి కుటుంబాలు అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు తీసుకొస్తున్నామని సీఎం వెల్లడించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."అభివృద్ధి-సంక్షేమం అనేది సమపాళ్లల్లో అందిస్తూ పాలన చేస్తున్నాం.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాల్సిందే. ఈ మేరకు ఫ్యామ్లీ బెనిఫిట్ కార్డులను రూపొందిస్తున్నాం. అన్న క్యాంటీన్లల్లో నిత్యం తనిఖీలు చేస్తూనే ఉండాలి. ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా చూసుకోవాలి. పేదలు సంతృప్తిగా భోజనం చేసేలా ఏర్పాట్లు చేశాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు డబ్బు ఆదా అవుతోంది.. మూడు పూటలా కడుపు నిండా ఆహారాన్ని అందిస్తున్నాం. మహిళలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలి. తప్పు చేయాలంటే నేరస్తులు భయపడేలా ఉండాలి. ఆ పరిస్థితి వచ్చేలా పోలీసింగ్ ఉండాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. దీన్ని తప్పకుండా ఆచరించేలా చూడాలి. ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలభించేలా రైతుల్లో మరింత అహగాహన కల్పించాలి. వ్యవసాయంలో రీసెర్చ్ వర్క్ మరింత పెంచాలి. ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించడంతోపాటు... ఉద్యాన పంటల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలి. అలాగే ఏయే పంటలు వేసుకోవాలనే అంశం మీద రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం స్పష్టం చేశారు.

**'టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యమివ్వాలి**

'జలధార-జలహారతి పనులను మరింత వేగవంతం చేయాలి. జరుగుతున్న పనులను మ్యాపింగ్ చేసుకోవాలి. జలధార పనులను కాస్ట్ ఎఫెక్టివ్ తరహాలో చేపట్టాలి. నీటి భద్రత అనేది ప్రభుత్వ ప్రాధాన్యాతంశాల్లో ఒకటిగా ఉంది. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. నిధులు కూడా ఇస్తున్నాం. క్షేత్ర స్థాయిలో ఉండే రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి. సమాచారం తెప్పించుకోవాలి. కొన్ని జిల్లాల్లో బస్సులకు సీసీ కెమెరాలు పెట్టి రోడ్ల పరిస్థితిని అంచనా వేస్తున్నారు. అదే తరహాలో వినూత్నంగా క్షేత్ర స్థాయి నుంచి ఆ సమాచారాన్ని ఎలా రప్పించుకోవాలనే ఆలోచన చేయాలి. పాత్ హోల్స్ సమస్య ఉండకూడదు. ప్రపంచంలోని ప్రతి లేటెస్ట్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలి. అమరావతికి ఈ టెక్నాలజీలను తీసుకువస్తే... ఇక్కడ యువతకు చాలా ఉపయోగంగా ఉంటుంది. ఐటీలో భారతీయులు, తెలుగు వాళ్లు ప్రపంచంలోనే ఛాంపియన్లుగా నిలిచారు. అలాగే కొత్తరకం టెక్నాలజీల విషయంలోనూ మనమే ముందుండాల్సిన అవసరం ఉంది. టెక్నాలజీపరంగా పెద్దఎత్తున రీసెర్చ్ చేపట్టేలా ఎకో సిస్టంను అభివృద్ధి చేయాలి. పరిపాలనలో ప్రిడెక్టివ్ అడ్వాన్సుడ్ ప్లానింగ్ ఉండాలి. డేటా డ్రివెన్ నిర్ణయాలు తీసుకోవాలి. ఈ మేరకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈ టేకాఫ్‌ను ఊహించగలరా?



**ఆసక్తి రేకెత్తిస్తోన్న ఐటీ మంత్రి లోకేష్ పోస్ట్ - పుట్టపర్తిలో స్టెల్త్ విమానాల తయారీ కేంద్రం - చంద్రబాబు-లోకేశ్ సాధించిన చారిత్రక విజయం**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రక్షణ రంగంలో కొత్త చరిత్ర సృష్టించబోతోంది. భారత్ తయారు చేయనున్న ఐదోతరం స్టెల్త్ ఫైటర్ జెట్ల ఉత్పత్తి కేంద్రం ఇప్పుడు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏర్పాటుకానుంది. మే 15న ఈ ఏరోస్పేస్ సెంటర్‌కు భూమిపూజ జరగనుండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఐటీ మంత్రి నారా లోకేశ్ ఈ ప్రాజెక్టుపై ఆసక్తికర ఏఐ వీడియో విడుదల చేస్తూ "మే 15న పుట్టపర్తినుంచి ఏం టేకాఫ్ అవుతోందో ఊహించగలరా?" అంటూ సోషల్ మీడియాలో సంచలనం రేపారు. ఈ ప్రాజెక్టు ఏపీకి రావడం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన నిరంతర కృషి అమోఘమైనది. సీఎం చంద్రబాబు రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్‌కు ప్రతిపాదన సమర్పించిన 11 నెలల 9 రోజులకే ప్రాజెక్టు సాకారమవుతోంది. కేంద్ర రక్షణ మంత్రితో చంద్రబాబు జరిపిన చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది. దేశంలోని అనేక రాష్ట్రాలు ఈ ప్రాజెక్టుపై దృష్టి పెట్టినా, చంద్రబాబు-లోకేశ్ జంట పట్టుదల మరియు దూరదృష్టితో వ్యవహరించిన తీరు ఏపీకి అద్భుతమైన ఫలితాన్ని అందించింది.

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ బృందం ఇప్పటికే పుట్టపర్తి భూమిని పరిశీలించి, తమ అవసరాలకు సరిపోతుందని నిర్ధారించుకున్న వెంటనే, సీఎం చంద్రబాబు కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయడం చకచకా జరిగిపోయాయి. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం డీఆర్డీవోకు 600 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించింది. ఫ్లైట్ టెస్టింగ్ కాంప్లెక్స్, శాస్త్రవేత్తల నివాస ప్రాంతాలు, ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ఉపయోగపడేలా.




అంతేకాదు, అనుబంధ పరిశ్రమల కోసం మరో 400 ఎకరాలు కూడా ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

పుట్టపర్తిని ఎంపికచేయడం వెనక ప్రభుత్వ వ్యూహాత్మక ప్రణాళిక స్పష్టంగా కనపడుతోంది. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉండటం పరిశ్రమల ఏర్పాటుకు కలిసివస్తోంది. బెంగళూరు చుట్టుపక్కల రక్షణరంగ విస్తరణకు అవకాశాలు తగ్గడంతో, కంపెనీలన్నీ శ్రీసత్యసాయి జిల్లావైపు చూస్తున్నాయి.

డీఆర్డీవో పర్యవేక్షణలో యుద్ధ విమానాల తయారీకి అవసరమైన వ్యవస్థల రూపకల్పన, తుది కూర్పు, నేలపైన నిర్వహించే పరీక్షల కార్యకలాపాలు పుట్టపర్తి కేంద్రంలో జరుగుతాయి. మొత్తం 140 అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ విమానాలను ఇక్కడ తయారు చేయాలని డీఆర్డీవో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని కేంద్ర అధికారులు వెల్లడించారు.

ఇక్కడ తయారు చేయబోయే విమానాలు సుఖోయ్ ఎస్‌యూ-30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ సాంకేతికతతో ఉంటాయి. ఎయిర్‌క్రాఫ్ట్‌లను 2035 నాటికి పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఆలోచన చేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఏడీఏ)లో ఏఎంసీఏకు అవసరమైన సిస్టమ్స్ డిజైన్, టెస్టింగ్, మాడ్యూల్స్ అసెంబ్లింగ్‌ను పూర్తి చేస్తారు. అక్కడి నుంచి శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్న పుట్టపర్తికి మాడ్యూళ్లను తరలించాలని ప్లాన్ చేశారు. పుట్టపర్తిలో విమానాలనమూనాల ఫైనల్ అసెంబ్లింగ్, ఆన్‌గ్రౌండ్ టెస్టింగ్‌లను నిర్వహించనున్నారు.

శ్రీసత్యసాయి జిల్లాను రాబోయే రోజుల్లో ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ హబ్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఏపీలో పలు రక్షణ రంగానికి సంబంధించి ప్రాజెక్టులు ఏర్పాటుకానుండగా.. తాజాగా ఏఎంసీఏల తయారీ కేంద్రం కూడా ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే బీఈఎల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్) రూ.500 కోట్ల పెట్టుబడితో పాల సముద్ర దగ్గర వెయ్యి ఎకరాల్లో భారీ డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయబోతోంది.. అక్కడ ఏరోస్పేస్ రంగానికి అవసరమైన వాటిని తయారు చేయనున్నారు. అలాగే మడకశిరలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ వెయ్యి ఎకరాల్లో రూ.2,500 కోట్లతో భారీ డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఇలా శ్రీసత్యసాయి జిల్లాకు వరుసగా పరిశ్రమలు వస్తున్నాయి.

శ్రీసత్యసాయి జిల్లా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న ప్రాంతం బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరగా ఉంది. బెంగళూరు నుంచి 130 కిలోమీటర్లు ప్రయాణిస్తే ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే ప్రాంతానికి చేరుకోవచ్చు. అలాగే జిల్లాలోని పుట్టపర్తిలో కూడా విమానాశ్రయం ఉన్న సంగతి తెలిసిందే. అవసరమైతే ఆ ఎయిర్‌పోర్ట్‌ను ఉపయోగించుకోవచ్చంటున్నారు. బెంగళూరు వైపు రక్షణ రంగానికి సంబంధించి ప్రాజెక్టులు విస్తరించేందుకు అవకాశం లేకపోవడంతో కంపెనీలన్నా జిల్లావైపు చూస్తున్నాయని చెబుతున్నారు. రాబోయే రోజుల్లో మరికొన్ని కంపెనీలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. చంద్రబాబు-లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కో అడుగూ ముందుకు వేస్తూ, నేడు దేశ రక్షణరంగ పటంలో కీలక స్థానాన్ని సుస్థిరంగా సంపాదించుకుందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు.

















## రఘుపతికి నివాళి

అమరావతి (చైతన్య రథం): “నాకు అత్యంత ఆప్తుడు, కర్ణాటక మాజీ మంత్రి, సీనియర్ నాయకులు ఎం రఘుపతి 86వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను” అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర మంత్రిగా ఎన్నో శాఖలు నిర్వహించి సమర్థవంతమైన సేవలు అందించారని, ఆఖరి శ్వాస వరకూ ప్రజాసేవలో గడిపిన నిస్వార్థ జీవి రఘుపతి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాను అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

చైతన్యరథం

# కొత్త జిల్లాల్లో జైళ్లకు ప్రతిపాదనలు

- రిహ్యాబిలిటేషన్, డీ అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు
- ఉపయోగంలో లేని వాటికి మరమ్మతులు
- ఎన్‌డీపీఎస్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు
- జైళ్ల శాఖ అధికారులతో హోంమంత్రి సమీక్ష

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో హోం మంత్రి అనిత మంగళవారం జైలు శాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సమీక్షలో వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రం లో మొత్తం 106 జైళ్లు (ఫంక్షనింగ్/ నాన్-ఫంక్షనింగ్ కలిపి) ఉండగా, అందులో 25 నాన్-ఫంక్షనింగ్ జైళ్ల వివరాలను ప్రత్యేకంగా జాబితా చేయాలని సూచించారు. ఉపయోగంలో లేని జైళ్లను మరమ్మతులు చేసి ఇతర జైలు కార్యకలాపాలకు వినియోగించే అవకాశాలపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశిం చారు. రాజమండ్రి, విశాఖపట్నం జైళ్లలో అధిక రద్దీ ఉన్న నేపథ్యంలో కొన్ని నాన్-ఫంక్షనింగ్ జైళ్లను మరమ్మతులు చేసి ఖైదీలను అక్కడికి తరలించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జైళ్లలో రద్దీని తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కొత్త జిల్లాల్లో కొత్త జిల్లాలలో జైళ్ల స్థాపనపై ప్రతిపాదనలు ఇవ్వాలని



స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ఒక జిల్లా జైలు ఏర్పా టు చేసే దిశగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భీమునిపట్నం జైలు కూల్చివేతపై పూర్తి నివేదిక ఇవ్వాలని చెప్పా రు. అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. చింత పల్లి జైలు ప్రస్తుతం నాన్-ఫంక్షనల్‌గా ఉందని, ఐటీడీఏ నిధులతో పునరుద్ధరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జైళ్లతో పాటు రిహ్యాబిలిటేషన్, డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే అవకాశాలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. విశాఖపట్నం, అన కాపల్లి ప్రాంతాల్లో భూముల కేటాయింపు అంశాన్ని పరిశీలించాలన్నారు. ప్రిజన్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేసే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

### ఎన్‌డీపీఎస్ కేసుల కోసం ప్రత్యేక కోర్టులు

ఎన్‌డీపీఎస్ కేసుల కోసం ప్రత్యేక ఎంఏపీఎస్ కోర్టుల ఏర్పాటు అంశంపై నివేదిక ఇవ్వాలని చెప్పారు. జైళ్లలో సైక్రి యాట్రిక్ సపోర్ట్ అందించే విధానంపై కార్యాచరణ రూపొం దించాలని సూచించారు. ఖైదీలకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పెరోల్‌పై విడుదలైన ఖైదీల పూర్తి వివరాలు సేకరించాలని, పెరోల్ ఖైదీలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. జైళ్లలో మొబైల్ ఫోన్ల వినియో గాన్ని నియంత్రించేందుకు ఎన్‌ఎల్‌జేడీ పరికరాలు వినియో గించే అంశాన్ని పరిశీలించాలని, సిబ్బంది ద్వారా మొబైల్ దుర్వి నియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జైళ్లలో ఆత్మహత్యల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నా రు. జైళ్లలో నుంచి వీడియోలు బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్వల్పకాల, దీర్ఘకాల జైలు సంస్క రణలపై ఎస్‌వోపీ ఆధారిత కార్యాచరణ రూపొందించాలని, జైళ్ల శాఖకు కొత్త వాహనాల అవసరంపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్
- పాలకొల్లు నియోజకవర్గంలో రూ.4.52 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి మహమ్మద్ ఫరూక్ పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం జిన్నూరులో రూ.2.59 కోట్లతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు మంగళవారం ఆయన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. పాలకొల్లు 27వ వార్డులో రూ.1.93 కోట్లతో ముస్లిం షాదీఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ.4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిన్నూరు నుంచి పాలకొల్లు వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి ఫరూక్, నిమ్మల, షరీఫ్ మోటారు సైకిళ్లు నడుపుతూ భారీ ప్రదర్శనగా వచ్చారు. దీంతో పార్టీ శ్రేణుల్లో సందడి నెలకొంది. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన మంత్రి నిమ్మల రామానాయుడు ఫరూక్, షరీఫ్‌లకు గజమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

### మంత్రి రామానాయుడు ఓ బ్రాండ్: ఫరూక్

మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకెళ్తోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటిదాకా రూ.3,766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించామన్నారు.

మైనార్టీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తూ అనేక కార్యక్రమాలు అమలు జరిపార న్నారు. మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ... ఓ బ్రాండ్ వంటివారు ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్నంగా ఉంటుందన్నారు. శ్మశానంలో సైతం మంచం వేసుకుని నిద్రపోతారన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు మాట్లాడిన విధానాన్ని వివరిస్తూ పూర్తి పరిజ్ఞానం గల పొలిటీషియన్‌గా అభివర్ణించారు.

### టీడీపీ ప్రభుత్వంలోనే మైనార్టీలకు మేలు: షరీఫ్

రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ... '1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవి. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబు కాపాడారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టీడీపీ ప్రభుత్వంలో మాత్రమే. తొలిసారి 1985లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటైంది. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయకపోగా దగా చేసింది వైసీపీ ప్రభుత్వ హయాంలోనే' అన్నారు. మైనార్టీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం మీ నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో యువ నేత, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానమన్నారు. రెండో స్థానం నుంచి పోటీపడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనినైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, అందుకే ప్రజలు, కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతార న్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని... మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ తెలిపారు.

### మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: నిమ్మల

మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.6,090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై నిబద్ధత చాటామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలను ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు రాజధానుల బిల్లు సమయం లో శాసనమండలిలో షరీఫ్‌పై వైసీపీ సభ్యులు మూకమ్మడిగా దాడి చేయడం, ఓ మంత్రి గుండెలపై గుద్ది కులాన్ని సైతం దూషించి అరాచకం సృష్టించిన సంఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇమామ్‌లకు నెలకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ.5వేలు చొప్పున రూ.90 లక్షలు గౌరవ వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 72 మందికి




ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించడం ద్వారా మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించామని వివరించారు. ఇటీవలి డీఎస్సీలో 1,650 మంది ముస్లింలు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. జజుణవీ ద్వారా 2,800 మందికి టెట్ కోచింగ్ అందించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 4.38 లక్షల మందికి రూ.3,511 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తుండగా, తల్లికి వందనం పథకం ద్వారా 92వేల మందికి రూ.127 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు. 19,215 మంది విద్యా ర్థులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ.263.95 కోట్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ముస్లిం షాదీ ఖానా భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఒక్కటే కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేం దుకు అహర్నిశలూ తపిస్తూ కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చేలా కష్టపడుతున్నారని, ఆయన పడే కష్టాన్ని వెలకట్టలేమని దేవుడిచ్చిన ఓపిక ఒక వరం వంటిదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, నరసాపురం పార్లమెంట్ టీడీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ జానీ, పట్టణ విభాగం అధ్యక్షుడు షేక్ సిలార్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజినికుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, ఎర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, రీయా, పీతల శ్రీనివాస్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బలపడుతున్న అల్పపీడనం

- రాగల 48 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు
- కొన్ని ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపుతుందని వెల్లడించారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని... ఇది రాగల 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం నుంచి ఉత్తర తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మరాఠ్వాడా వరకు ద్రోణి విస్తరించి ఉందన్నారు. ఈ ప్రభావంతో బుధవారం అల్లూరి, పోలవరం, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. చెట్ల కిందకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అల్లూరి జిల్లా జీకే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

మంగళవారం కర్నూలు జిల్లా నగరడోనలో 42.9, నంద్యాల జిల్లా కొత్తపల్లెలో 42.4, పోలవరం జిల్లా ఎర్రంపేటలో 42, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 41.9, మర్కాపురం జిల్లా కంభంలో 41.7, పల్నాడు జిల్లా



గురజాలలో 41.3, అనంతపురం జిల్లా తెరన్నపల్లి, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో 41.1, అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 41, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిలో 40.6, చిత్తూరు జిల్లా రాయలపేటలో 40.5, ఏలూరు జిల్లా కుక్కునూరులో 40.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

చైతన్యరథం

# రబీ ధాన్యం సేకరణలో రికార్డ్

- ఇప్పటివరకు 19.70 లక్షల టన్నుల కొనుగోలు
- గత ఏడాదితో పోలిస్తే 18% అధికంగా నమోదు
- బొండాలు రకం ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేదు
- 1010, పీఆర్ 126 రకాలతో బ్రోకెన్ రైస్ సమస్య
- ధాన్యం గన్ని బ్యాగుల సమస్యకు ప్రత్యామ్నాయం
- త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తాం
- 18 వేల వాహనాలు జీపీఎస్‌తో అనుసంధానం
- గ్యాస్ బుకింగ్ చేసిన 4 రోజుల్లో డెలివరీకి చర్యలు
- రాష్ట్రంలో 21 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ (చైతన్యరథం): కానూరు సివిల్ సప్లయిస్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో రబీ ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహ ర్ వివరాలు వెల్లడించారు. రబీ ధాన్యం సేకరణలో పౌరసరఫరాల శాఖ ప్రణాళికతో రికార్డు స్థాయిలో అన్ని జిల్లాల్లోనూ ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం బాయిల్డ్ రైస్ కొనేందుకు కూడా అనుమతి ఇవ్వడం వల్ల దానిని బొండాలు రకం ధాన్యం కొనేందుకు ఉపయోగించుకోవడం ద్వారా వేలాది మంది రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రబీ సీజన్‌లో ఎన్టీఆర్ జిల్లాలో కొన్నిచోట్ల ప్రాధాన్యం లేని వరి రకం ముఖ్యంగా 1010, పీఆర్ 126 వేయడం వల్ల అధికంగా బ్రోకెన్ రైస్ సమస్య వస్తుందని చెప్పారు. సాధారణ రకం ధాన్యాని కి 25 శాతం వరకు బ్రోకెన్ రైస్ వస్తే.. ప్రాధాన్యం లేని 1010, పీఆర్ 126 రకానికి 45 నుంచి 50 శాతం మేర బ్రోకెన్ రైస్ వస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ రకం ఎక్కువగా పండించడంతో ఈసారి దిగుబడి పెరగడంతో పాటు తరుగు విషయంలో కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. గతంలో పంట వేయవద్దని చెప్పినా రైతులు అధిక దిగుబడి వస్తోందనే ఆశతో వేస్తున్నారు. అయినా ఈ ఏడాది కూడా ఆ రకం ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.

**రబీ ధాన్యం కొనుగోలులో కొత్త రికార్డులు**

రెండు లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను ప్రభుత్వం తొలి సారి కొనడం వల్ల వేలాది మంది రైతులకు మేలు కలుగుతుంది, దీంతో పాటు 10 శాతం బ్రోకెన్ రైస్‌ను కూడా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు రబీలో 27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణలో భాగంగా ఇప్పటివరకు 19.70 లక్షల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. మరో నెలరోజులు పాటు ఇంకా సమయం ఉంది. ఇప్పటివరకు రూ.4,600 కోట్ల ధాన్యం సొమ్ము ను 1.90 లక్షల మంది రైతుల ఖాతాలో విజయవంతంగా 24 గంటల్లోనే వేయగలిగామని చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే 18 శాతం అధికంగా ధాన్యం సేకరించాం. వైసీపీ ప్రభుత్వం హయాంలోని రబీలో కొనుగోలు చేసిన దానితో పోలిస్తే 57 శాతం అధికంగా ఉందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ రబీ సీజన్లో అధికంగా దిగుబడి వచ్చింది. ఎకరాకు 60 బస్తాలు దాటి కొన్ని చోట్ల దిగుబడి వచ్చిందని తెలిపారు.

**గన్నీ బ్యాగులకు ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్నాం**

ధాన్యం సేకరణ ప్రతి సీజన్లోనూ గన్ని బ్యాగుల సమస్య ఏర్ప డుతోంది. దీని అధిగమించేందుకు ఈసారి రైస్ మిల్లులు సెల్ఫ్ డిక్లరేషన్ ఏర్పాటు చేశాం. ఈ సీజన్‌లో 8.93 కోట్ల గన్ని బ్యాగు లు ఉండేలా చూశాం. అలాగే ధాన్యం తరలించే వాహనాలకు కచ్చితంగా జిపిఎస్ విధానం ఉండేలా స్టాండర్డ్స్ విధానం తీసుకొ చ్చాం. 18 వేల వాహనాలను జీపీఎస్ సిస్టంతో అనుసంధానం చేశాం. బ్యాంకు గ్యారంటీలు విషయంలో 1:3 పద్ధతిని అవలం బించి చిన్న మిల్లులకు ఇబ్బందులేకుండా చూశాం. వాహనాలకు ముందుగా కొన్నిచోట్ల రూ.50 లక్షలు అడ్వాన్సును ఇచ్చాం. గన్ని బ్యాగుల సమస్యకు ప్రత్యామ్నాయంపై ఇప్పటికే అధ్యయనం చేశాం. దీనిపై త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడతామని చెప్పారు.

**గ్యాస్, ఇంధన పరిస్థితి అదుపులో ఉంది**

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సరఫరా బ్యాక్ లాగులు కొనసాగుతున్నాయని మా దృష్టికి వచ్చింది. దీంతోపాటు ఇష్టాను సారం వ్యవహరించే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు మీద కఠినంగా వ్యవహ రిస్తున్నామం. సగటున రోజుకు 1.83 లక్షల బుకింగ్స్ అవుతూ ఉంటే, 1.89 లక్షల గ్యాస్ బండలు డెలివరీ జరుగుతోంది. అయి తే గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర బ్యాక్‌లాగులు కనిపిస్తున్నా యి. దీనిని త్వరలోనే పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. గ్యాస్ బుక్ చేసిన నాలుగురోజుల్లో డెలివరీ అయ్యేలా చూస్తామని ఆయిల్ కంపెనీలు చెబుతున్నాయి. ఇక రాష్ట్రంలో ఎక్కడ కూడా పెట్రోల్ బంకుల డ్రై అవుట్ అవుట్ సమస్య లేదు. 21 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

## క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి (చైతన్యరథం): ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన క్వాంటం కంప్యూటర్ సెంటర్‌ను ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీని వాస్ మంగళవారం సందర్శించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్.సతీష్‌కుమార్, రిజిస్ట్రార్ వినాయక్ కల్లూరి సాదర స్వాగతం పలికారు. క్వాంటం రీసెర్చ్ కంప్యూటర్ వివరాలను వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ ప్రాధాన్య త, ప్రపంచ దేశాల్లో క్వాంటం కంప్యూటర్లకు పెరుగుతున్న ఆదరణ గురించి సతీష్‌కుమార్ వివరించారు. క్వాంటం కంప్యూ టర్ల పనితీరు, ఏ ఏ రంగాల్లో కంపోనెంట్లు తయారీ, వాటి ప్రాముఖ్యతల గురించి ఏపీ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ క్వాంటం కంప్యూటర్లను ఆసక్తిగా తిలకించి పారిశ్రామిక రంగంలో కం ప్యూటర్ల ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీలోని క్వాంటం డీన్ డాక్టర్ సోమనాథ్, ప్రొఫెసర్ వర్ష, రిజిస్ట్రార్ వినాయక్ యూనివర్సిటీ వివరాలు వెల్లడించారు. అనంతరం యూనివర్సిటీ భవనాలను, ఆడిటోరియం, లేబోరేట రీలను సందర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

### అర్ధరాత్రి వేళా స్పందించిన 108 అత్యవసర సేవలు

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా ఎస్‌కేహెచ్‌టీ పరిధిలో చెన్నై రోడ్డుపై తల్లారివెట్టు గ్రామం టర్నింగ్ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించి బాధితుడికి అత్యవసర వైద్య సేవలు అందించారు. సోమవారం అర్ధరాత్రి 12.38 గంటలకు జరిగిన ప్రమాదంలో టి.పొల్లయ్య (25) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందడంతో ఏపీ39ఔజీ3906 వాహనంలోని 108 సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడే ప్రాథమిక చికిత్స అందించి రక్తస్రావాన్ని నియంత్రించారు. అనంతరం బాధితుడిని మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి సమయంలోనూ వేగంగా స్పందిం చిన 108 సిబ్బంది సేవలను స్థానికులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే 108కు సమాచారం అందించాలని సూచించారు.

## రొయ్యల ఫీడ్ ధరల పెంపు సరికాదు

- ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ చేశాం
- రైతులకు న్యాయం జరిగేలా చర్యలు
- నేడు ఫీడ్ తయారీ సంస్థలతో సమావేశం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడిపదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ.8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందింది. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఏపీఎస్ఏడీఏ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకపోవడం సరికాదని తెలిపారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధి త ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో బుధవారం ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షానే నిలుస్తుందని పేర్కొన్నారు.

## ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి కీలక నిర్ణయం

- స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



అమరావతి (చైతన్యరథం): ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం–2019 ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది. విశాఖపట్నం కలెక్టర్‌ను ఆంధ్ర ప్రాంతానికి ప్రతినిధిగా నియమించగా, తిరుపతి కలెక్టర్‌ను రాయలసీమ ప్రాంతానికి ప్రతినిధిగా నియమించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రాంతీయ స్థాయిలో ట్రాన్స్‌జెండర్ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం**

ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డులో నామినేట్ సభ్యులుగా ముగ్గురు ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం కల్పించిం ది. కోట ప్రేమ్‌సాగర్ రాయ్, నక్క జీవన్‌కుమారి, బోను దుర్గలను బోర్డు సభ్యులుగా నియమించింది. ఈ నియామకాల ద్వారా ట్రాన్స్ జెండర్లకు సంబంధించిన సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం నియమిత సభ్యుల పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నియామకాలు అమల్లో ఉంటాయని ఏపీ సర్కార్ స్పష్టం చేసింది. ఈ మేరకు మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో జీఓఎంఎస్ నెంబర్ 14 విడుదల చేసింది.

**వెల్ఫేర్ బోర్డుపై రాయపాటి శైలజ హర్షం**

ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డుకు సభ్యులను నియమించడంపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు, సంక్షేమంపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సమా జం ఎదుర్కొంటున్న సమస్యలను మే 4న మంత్రి నారా లోకేష్ దృష్టికి తాను తీసుకెళ్లానని ప్రస్తావించారు. ఈ సందర్భంగా కూట మి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేయడం కూటమి సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

# అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీ

**- హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు**

**- కేంద్రాలు లేని 22 నియోజకవర్గాలపై సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): అగ్నిమాపక శాఖ పనితీరుపై హోంమంత్రి వంగలపూడి అనిత సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రాలు లేని 22 నియో జకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. కొత్తగా ప్రతిపాదిం చిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచిం చారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్ని మాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పం దన సమయాన్ని 30నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించా లని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్ పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి ఫైర్‌స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.

**ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలి**

లైసెన్స్ పొడిగింపులకు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆం దోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ఫైర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్ష ణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశం చేశా రు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వా లని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవల తో సమన్వయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



# బీసీ విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు

- **కూటమి ప్రభుత్వం ప్రోత్సాహంతో టెన్త్, ఇంటర్‌లలో అత్యుత్తమ ఫలితాలు**
- **2027 నాటికి మరింత మెరుగైన ఫలితాలే లక్ష్యం**
- **అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకు సత్కారం**
- **మెమెంటోలు, నగదు బహుమతి అందజేత**
- **అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్న బిడ్డను చూసి ఆనందభాష్పాలు రాల్చిన తల్లి**
- **తల్లీబిడ్డలను వెన్నుతట్టి ప్రోత్సహించిన మంత్రి సవిత**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో బీసీ సంక్షేమ విద్యా సంస్థలు నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలతో ఆదర్శంగా నిలుస్తున్నాయని బీసీ సంక్షేమం, ఈడబ్ల్యుఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీసీ వర్గాలకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శం నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజేపీ గురుకులాలు, బీసీ వసతిగృహాల విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయులు, వార్డెన్లు, అధికారులు, సిబ్బంది, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. బీసీ సంక్షేమ శాఖను రాష్ట్రంలో ఆదర్శ శాఖగా తీర్చిదిద్దడంలో శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున్, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి మాధవీలతలతో పాటు అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని కొనియాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు, ఆహారం, వసతులు అందుబాటులో ఉండటంతో బీసీ వెల్ఫేర్ విద్యా సంస్థలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి మరింత మెరుగైన ఫలితాలే లక్ష్యమని చెప్పారు.

**ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ నెం.1**

టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ రాష్ట్రంలో నెం.1 వన్ స్థానంలో నిలిచిందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి బీసీ హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉండేద న్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడుదల చేసిందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, మస్కిటో మెష్‌లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్, ప్రభుత్వ నిధులతో హాస్టళ్లలో మరమ్మతులు చేపడుతున్నామన్నారు. కొత్తగా 1,500 మరుగుదొడ్ల నిర్మిస్తున్నామన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం కోసం కుక్‌లు, కామీలు నియమించామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్యం మెరుగు కోసం త్వరలో 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించనున్నామని తెలిపారు.

**రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్న ఉద్దేశంతో త్వరలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. వంట గదుల సామగ్రి కోసం రూ.18 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎంజేపీ గురుకులాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం ఒక్కో విద్యార్థిపై ఎంజేపీ గురుకులాల్లో రూ.1.50 లక్షలు, బీసీ హాస్టళ్లలో రూ.75 వేల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే




గురుకులాల సంఖ్యను గతంలో 42 నుంచి 109కి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదేనని మంత్రి గుర్తు చేశారు. ఆరు ఎంజేపీ గురుకుల పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. వచ్చే ఏడాది మరో పది కొత్త గురుకుల పాఠశాలలను ప్రారంభించనున్నామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు వార్డెన్లకు గానీ, తల్లిదండ్రులకు గానీ తెలపాలన్నారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని హితవు పలికారు. పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వైద్యులు, ఇంజనీర్లు గా ఎదగాలని ఆకాంక్షించారు.

**నిరంతరం కెరీర్ గైడెన్స్ నిర్వహించాలి**

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. హాస్టళ్లు, గురుకులాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని తెలిపారు. నెట్ జీరో కార్యక్రమం కింద ప్రతి హాస్టల్‌లో సోలార్ విద్యుత్ ఏర్పాటు, కిచెన్ గార్డెన్ల అభివృద్ధి చేపట్టాలని సూచించారు. విద్యార్థులు మారుతున్న ప్రపంచ పోటీని ఎదుర్కొనేందుకు తమ నైపుణ్యాలను పెంపొందించుకో వాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే బీసీ వెల్ఫేర్ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 77 శాతం నుంచి 87 శాతానికి పెరిగిందని, రెసిడెన్షియల్ స్కూల్స్ 96.4 శాతం ఫలితాలు సాధించాయని వెల్లడించారు. త్వరలోనే మంత్రి సవిత ఆధ్వర్యంలో నీట్, ఐఐటీ కోచింగ్ కోసం ప్రత్యేక కళాశాలలు ప్రారంభిస్తామని తెలిపారు. డైరెక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ టెన్త్, ఇంటర్‌లలో బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులు ఈ ఏడాది గణనీయమైన ఫలితాలు సాధించారన్నారు. గత ఏడాది టెన్త్‌లో ఉత్తీర్ణత శాతం 77.22 శాతం కాగా ఈ ఏడాది 86.09 శాతానికి పెరిగిందని వెల్లడించారు. 1,054 మంది విద్యార్థులు 500కిపైగా మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. పోలవరం జిల్లా 100 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచిందని... కోనసీమ, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, వైఎస్సార్ కడప జిల్లాలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించాయని తెలిపారు.

**ఉప్పొంగిన మాతృ హృదయం**

టెన్త్‌లో 589 మార్కులు సాధించిన నెల్లూరుకు చెందిన ప్రణీతను మంత్రి సవిత సన్మానించారు. ఈ సందర్భంగా వేదికపై విద్యార్థిని ఇంగ్లీష్‌లో మాట్లాడుతూ తన విజయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లి లక్ష్మీదేవి పాత్ర కూడా ఉందంది. ఆ సమయంలో పక్కనే నిలుచున్న విద్యార్థిని తల్లి లక్ష్మీదేవి తీవ్ర భావోద్వేగానికి గురైంది. తన కడుపున బిడ్డ ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడుతుండడంతో ఆమె ఆనందభాష్పాలు రాల్చారు. తన బిడ్డ విజయాన్ని చూసి ఉప్పొంగిపోతున్న ఆ మాతృమూర్తిని చూసిన వారి కళ్లు కూడా చమర్చాయి. మంత్రి సవిత తన సీటు నుంచి లేచి వెళ్లి... తల్లీబిడ్డలను ఆలింగనం చేసుకుని అభినందించారు. 'మీ బిడ్డ విజయంలో నీ పాత్ర ఉంది... నీ కుమార్తెను ఇంకా ఉన్నత విద్యలు చదివించాలి... కూటమి ప్రభుత్వం బీసీల విద్య కోసం అన్ని విధాలా అండగా ఉంటుంది' అంటూ విద్యార్థిని తల్లి లక్ష్మీదేవి వెన్నుతట్టారు. టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలు పేపర్లలో యాడ్స్ వేయించి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నూతన చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో 596 మార్కులు సాధించిన నెరవాడ ఎంజేపీ గురుకుల పాఠశాలకు చెందిన తనకంటి సాయిశ్రీ ఉండడం ఆ శాఖ మంత్రిగా గర్వంగా ఉందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు.

**మేం బీసీ హాస్టళ్ల విద్యార్థులం**

అత్యధిక మార్కులు సాధించిన ఎంజేపీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులు మాట్లాడుతూ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించడంలో తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందన్నారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్ వంద రోజుల ప్రణాళికలు తాము అత్యధిక మార్కులు సాధించడానికి సాయపడ్డాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తమకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందన్నారు. తాము బీసీ హాస్టళ్ల విద్యార్థులమని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. ప్రస్తుతం లభించిన విజయంతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించడానికి అవకాశం కలిగిందన్నారు. సీఎం చంద్రబాబుకు, మంత్రులు నారా లోకేశ్, సవితలకు రుణపడి ఉంటామని తెలిపారు.

**విద్యార్థులకు మెమెంటోలు, క్యాష్ ప్రైజ్**

టెన్త్, ఇంటర్‌లలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంజేపీ గురుకులాలు, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు మంత్రి సవిత మెమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. ఎంజేపీలో సెకండ్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి గ్రూపుల్లో మొదటి స్థానాల్లో నిలిచిన ప్రియాంక (992 మార్కులు, ఎంపీసీ), శైలజ (989 మార్కులు, బైపీసీ), దీప్తి (969 మార్కులు, ఎంఈసీ), హిమబిందు (981 మార్కులు, సీఈసీ)లకు రూ.10వేలు చొప్పున, ద్వితీయ స్థానాల్లో నిలిచిన భవాని (989 మార్కులు, ఎంపీసీ), రాణి (987 మార్కులు, బైపీసీ), నిర్మలాజ్యోతి (966 మార్కులు, ఎంఈసీ), సరస్వతి (975 మార్కులు, సీఈసీ)లకు రూ.5వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎంజేపీ గురుకుల పాఠశాలలకు చెందిన టి.సాయిశ్రీ, జె.పవన్‌కుమార్, ఎస్.గుణశేఖర్, డి.రీటాసాహితి, కె.యశ్వంత్‌కుమార్, జి.షబానాలకు రూ.10వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన 27మందికి రూ.5వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. బీసీ హాస్టళ్లకు సంబంధించి టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి రూ.10వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎనిమిది మందికి రూ.5వేల చొప్పున అందజేశారు. ఇంటర్ సెకండియర్ లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో అత్యధిక మార్కులతో నిలిచిన ఐదుగురు విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన మరో ఐదుగురికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

**ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా స్కూల్ బ్యాగ్‌లు ఉచితంగా...**

తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా 400 మంది విద్యార్థులకు మంత్రి సవిత స్కూల్ బ్యాగ్‌లను ఉచితంగా అందజేశారు. భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఫలితాలు రావడంలో విశేష కృషి జరిపిన డీబీసీడబ్ల్యువోలను కూడా మంత్రి సవిత సత్కరించారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లె ఈశ్వరరరావు, ఎంజేపీ కార్యదర్శి మాధవీలత, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరావతిపై కుట్రలు ఆపండి



- అభివృద్ధిపై దండుపాళ్యం బ్యాచ్ విషప్రచారం
- నాడు రైతులపై అరాచకాలు మరిచిపోలేదు
- ఇప్పుడు వారికి అన్యాయమంటూ డ్రామా
- పేదల ఆస్తులనూ వైసీపీ నేతలు కొల్లగొట్టారు
- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేక జగన్‌రెడ్డి నీచమైన కుట్రలకు తెరలేపారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధిని చూడలేక జగన్‌రెడ్డి తమ దండుపాళ్యం గ్యాంగ్‌తో రాష్ట్రంపై విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. 2019లో అబద్దపు హామీలు, బూటకపు ప్రకటనలతో అధికా రంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అరాచకం సృష్టించారు. దానికి అంతం పలికి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. అమరా వతి, పోలవరం సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతోంది. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు నిర్మాణాలు వేగవంతమయ్యాయి. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా ఇప్పుడు బయటకొచ్చి నీతులు చెబుతున్నారు. అమరావతిలో ఏదో జరిగిపోయిందంటూ ప్రజల్లో లేనిపోని అపో హలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజల భూములను కొల్లగొట్టారు. అలాంటి వ్యక్తులు ఇప్పుడు అమ రావతిలో అత్యంత పారదర్శకంగా జరిగిన ప్లాట్ల కేటాయిం పుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. గత ఐదేళ్లు అమరావతిని శ్మశా నం, ఎడారి అంటూ ప్రచారం చేశారు.. ఓడగొట్టినా మళ్లీ అమరా వతిపై, ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**అమరావతిలో ప్రపంచస్థాయి నిర్మాణాలు**

అమరావతిలో ప్రపంచ స్థాయి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎడ్యుకేషన్, హెల్త్, స్పోర్ట్స్ కేంద్రంగా భూ కేటాయింపులు చేస్తే.. దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు కట్టుకునే ఇంటిపై కూడా పడి ఏడుస్తున్నారు. క్విడ్ ప్రో కో ద్వారా తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లోటస్ పాండ్‌లో దాదాపు 25 ఎకరాల్లో 60 బెడ్ రూంలతో భారీ ప్యాలెస్ కట్టు కున్నారు. బెంగళూరులో 31 ఎకరాల్లో భారీ ప్యాలెస్ కట్టుకున్నా డు. ఇక తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల పేదలు ఉండకూడదని ఇళ్లను అత్యంత దుర్మార్గంగా కూల్చి పడేశారు. గత ఐదేళ్లు అధికా రాన్ని అడ్డం పెట్టుకుని చేయని దోపిడీ లేదు. సృష్టించని అరాచకం లేదు. సచివాలయాలు, స్కూల్ బిల్డిగులకు వైసీపీ రంగులు వేయ డానికి, తీయడానికి రూ.3000 కోట్ల ప్రజాధనాన్ని దోచిపెట్టారు. సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మలు వేసుకోవడానికి రూ.700 కోట్లు వృథా చేశాడు. రుషికొండకు బోడిగుండు కొట్టి రూ.600 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నాడు. ఐదేళ్ల పాటు సాక్షి మీడి యాకు యాడ్స్ పేరుతో రూ.500 కోట్లు దోచిపెట్టడం వాస్తవం కాదా? పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మలు వేసుకోవ డానికి, తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ నిర్మాణాల పేరుతో వందల కోట్లు దోచుకున్నారు. అలాంటి వైసీపీ నేతలు కూడా చంద్రబాబు గురిం చి మాట్లాడుతున్నారు. మలిదశ భూ సేకరణకు కూడా రైతులు మద్దతు పలుకుతుంటే.. వారిని ఎలాగైనా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**సీఆర్డీఏ పరిధిలో కృష్ణా, గుంటూరు జిల్లాలు**

కృష్ణా, గుంటూరు జిల్లాలను సీఆర్డీఏ పరిధిలో చేర్చాలని ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. మచిలీపట్నం- రేపల్లె రైల్వే లైన్ కోసం డీపీఆర్ కూడా సిద్ధమవుతోంది. విజయవాడ- మచిలీ పట్నం రోడ్డు ఆరు వరుసలుగా అభివృద్ధి జరగబోతోంది. అమరా వతి నుంచి మచిలీపట్నం పోర్టు వరకు ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయబోతున్నాం. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు ఏ రోజైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించారా? జగన్‌రెడ్డికి భజన చేయడం, చంద్రబాబును బూతులు తిట్టడం తప్ప సాధించిందేమైనా ఉందా? అని ప్రశ్నించారు.

**అమరావతిలో పారదర్శకంగా భూ కేటాయింపులు**

అమరావతిలో జరిగే ప్రతి భూ కేటాయింపు కూడా అత్యంత పారదర్శకంగా అధికారుల కమిటీ, క్యాబినెట్ సబ్ కమిటీ సిఫా ర్సులతోనే జరుగుతోంది. అంతేగానీ మీలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. రాయలసీమ కు గతంలో కియా తీసుకొచ్చాం. ఇప్పుడు డ్రోన్స్, డిఫెన్స్ తయారీ సంస్థలు తీసుకొచ్చాం. రాయల్ ఎన్‌ఫీల్డ్ తీసుకొచ్చాం. ఉత్తరాం ధ్రలో భోగాపురం విమానాశ్రయం, గూగుల్ డేటా సెంటర్, అర్సె లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి పనిచేస్తుంటే.. ప్రజల్లో విష బీజాలు నాటేందుకు జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. రాష్ట్రానికి అన్యాయం చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.

## ఏపీకి మరోసారి జాతీయ అవార్డులు

**- చిత్తూరు జిల్లాకు రెండు పురస్కారాలు**

**- కందులవారిపల్లె, కాణిపాకానికి గుర్తింపు**

**- 23 నెలల్లో 19 అవార్డులతో రికార్డ్**




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందింది. వివిధ విభాగాల్లో రాష్ట్రంలోని గ్రామాలు, సంస్థలు జాతీయ అవార్డులను సొంతం చేసుకుని రాష్ట్రానికి గౌర వం తీసుకువచ్చాయి. క్లైమేట్ యాక్షన్ విభాగంలో చిత్తూరు జిల్లా లోని కందులవారిపల్లె గ్రామానికి జాతీయ అవార్డు లభించింది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులపై గ్రామస్థాయిలో చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. అదేవిధంగా ఆత్మనిర్భర్ విభాగంలో చిత్తూరు జిల్లాలోని ప్రముఖ గ్రామమైన కాణిపాకం జాతీయ అవార్డు సాధించింది. గ్రామాభివృద్ధి, స్వయం సమృద్ధి కార్యక్రమాల అమల్లో కాణిపాకం చూపిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది.

**జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్‌కు గుర్తింపు..**

సంస్థల విభాగంలో చిత్తూరు జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్‌కు కూడా జాతీయ అవార్డు దక్కింది. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, స్థానిక సంస్థలకు అందిస్తు న్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రకటించారు. కూటమి ప్రభుత్వ హయాంలో కేవలం 23 నెలల వ్యవధిలోనే ఆంధ్రప్రదేశ్ 19 జాతీయ అవార్డులు సాధించడం విశేషంగా నిలిచింది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, పారదర్శక పాలనలో ఏపీ ముందంజలో ఉందని అధికారులు పేర్కొంటు న్నారు. ఇక ఒకేరోజు అత్యధిక గ్రామసభలను నిర్వహించి ఆంధ్ర ప్రదేశ్ జాతీయ స్థాయిలో గతంలోనే రికార్డు సృష్టించింది. పంచా యతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, ప్రజల భాగస్వామ్యం తో పాలన అందించడం వంటి అంశాలపై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జాతీయ అవార్డులు ఏపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తింపుగా అధికారులు భావిస్తున్నారు.

## సూర్యలంక బీచ్‌కు మహర్దశ

- బాపట్ల తీరానికి అంతర్జాతీయ మెరుగులు
- స్వదేశీ దర్శన్ 2.0 కింద అభివృద్ధి
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- అనగానితో కలిసి పనులకు భూమిపూజ
- అనంతరం వాటర్ స్పోర్ట్స్ ప్రారంభం
- బే ఆఫ్ బాపట్ల పేరుతో బ్రాండింగ్
- ఫెస్టివల్ కార్నివాల్ నిర్వహిస్తామని ప్రకటన
- సినీ షూటింగ్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తాం




బాపట్ల(చైతన్యరథం): జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంక బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. మంగళవారం సూర్యలంక బీచ్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం అడ్వెంచరస్ వాటర్ స్పోర్ట్స్ ప్రారంభించారు. బ్లూ వేవ్ అడ్వెంచరస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెట్ స్కీ రైడ్స్ ప్రారంభించారు. స్వయంగా మంత్రి కందుల దుర్గేష్ సాగర అలలపై జెట్ స్కీ రైడ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఏపీటీడీసీ చైర్మన్ నూక సాని బాలాజీ, జిల్లా కలెక్టర్ వినోద్, ఎస్పీ ఉమామహేశ్వ రరావు, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. సూర్యలంక బీచ్‌కు బే ఆఫ్ బాపట్ల పేరుతో బ్రాండింగ్ ప్రారంభించారు. కుటుంబంతో సరదాగా బీచ్‌లో గడిపేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించడంతో పాటు ఫెస్టివల్ కార్నివాల్ నిర్వహిస్తామని ప్రక టించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్‌లో చేపడుతున్న వివిధ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. సూర్యలం క బీచ్‌ను కాంప్రహెన్సివ్ ప్రాజెక్టుగా చేసి అద్భుతంగా తీర్చిదిద్దుతు న్నామన్నారు. దీనికోసం ప్రత్యేక బ్లూ ప్రింట్ తయారు చేసి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. సూర్యలంక బీచ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేలా బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. సినిమా షూటింగ్‌ల ద్వారా పర్యాటకానికి ఎంతో ప్రచారం లభిస్తుందని పేర్కొన్నారు. ఇకపై షూటింగ్ జరిగిన ప్రాంతాల పేర్లను సినిమాలో ప్రదర్శించాలని వారికి సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో డబ్బింగ్, రికార్డింగ్, రీ-రికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## స్థానిక ఎన్నికలపై కీలక సమావేశం

**ప్రీ-ఎలక్షన్ పనుల వేగవంతానికి ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల సన్నాహకాలు, ప్రీ-ఎలక్షన్ కార్యకలాపాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచా యతీలు, అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణకు సంబంధిం చిన అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురో గతిని ఎస్ఈసీ సమీక్షించారు. ఓటరు జాబితాల సవరణ, రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణను పారదర్శ కంగా,



సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల ప్రక్రియకు సంబం ధించిన అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికా రులు సూచించారు. ప్రీ-ఎలక్షన్ పనులను వేగవంతం చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా అధికారులను ఆదేశించా రు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆలస్యం లేకుండా అన్ని ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# అమరావతి రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తి

- 89 శాతం రిజిస్ట్రేషన్ పూర్తిచేశాం
- రాజకీయ దురుద్దేశంతోనే వైసీపీ రాద్ధాంతం
- వారంలో ఎమ్మెల్యే క్వార్టర్లను జీఏడీకి అప్పగిస్తాం
- వేగవంతంగా రోడ్లు, భవనాలు, ఇతర పనులు
- రాజధాని పర్యటనలో మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): రాజధానికి భూములిచ్చిన రైతు లకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి పొం గూరు నారాయణ తెలిపారు. ఇంకా కేవలం 674 మందికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందన్నారు.కేటాయించిన ప్లాట్లలో 89 శాతం రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని వెల్లడించా రు. కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు ఉన్న వారికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు పెండింగ్‌లో ఉందని స్పష్టత ఇచ్చారు. రాజకీ య కుట్రతోనే వైసీపీ రైతుల విషయంలో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తే ప్రజలు క్షమిం చరని మండిపడ్డారు. రాజధానిలో ప్లాట్ల కేటాయింపులో పాలసీ ప్రకారం నిబంధనలకు అనుగుణంగానే ముందుకెళ్లామన్నారు. భూసేకరణ విషయంలో కోర్టు నిర్ణయం ప్రకారం ముందుకెళ తామని చెప్పారు. అమరావతిలో దాదాపు నిర్మాణం పూర్తయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను మంత్రి మంగళవారం పరిశీలించా రు. ఆయా టవర్లలో ప్లాట్ల ఇంటీరియర్‌తో పాటు మౌలిక సదుపా యాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఇతర నిర్మాణ పను లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అధికారులు, ఉద్యోగుల కోసం 4026 ఇళ్లను నిర్మిస్తున్నాం. అందులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లకు 12 టవర్లు దాదాపు పూర్తయినట్లు చెప్పారు. వారం రోజుల్లో ఎమ్మెల్యేల ప్లాట్లను జీఏడీకి అప్పగిస్తామని తెలిపారు. మరో 15 రోజుల్లో ఎమ్మెల్సీల ఇళ్లను హ్యాండోవర్ చేస్తామని తెలిపారు. ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలు, మంత్రుల బంగళాలు తుది దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరుకు కొన్ని ఇళ్లను, వచ్చే నెలాఖరుకు మిగిలిన భవనాలు ప్రభుత్వానికి అందజేస్తాం. అలాగే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ - డీ భవనాల అంతర్గత పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. ఐకానిక్ టవర్స్ 2028 ఆగస్టు కు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం సూచనలతో షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**పారదర్శకంగా రైతులకు ప్లాట్ల కేటాయింపు**

రాజధానిలో రైతులకు ప్లాట్ల కేటాయింపులన్నీ లాటరీ విధానంలో చాలా పారదర్శకంగా చేశాం. అనుకూలంగా ఉన్న వారికి మంచి ప్లాట్లు కేటాయించామని వైసీపీ చేస్తున్న ప్రచారం అబద్ధం. ఏ గ్రామంలో భూములిస్తారో అదే గ్రామంలో రైతులకు ప్లాట్లు కేటాయిస్తాం. ఒకవేళ ఆ గ్రామంలో అందుబాటులో లేకుం టే పక్క గ్రామాల్లో ప్లాట్లు కేటాయిస్తామని గతంలోనే రైతుల సమక్షంలో తీసుకున్న నిర్ణయం ప్రకారమే ప్లాట్ల కేటాయింపు జరిగింది తప్ప..ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా చేయలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో అమరావతి నిర్మాణం సాధ్యం కాదని అనుకున్నారని.. దానికి విరుద్ధంగా అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతుంటే ఓర్వలేక దురుద్దేశ పూర్వకంగా అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్లాట్ల కేటాయింపు, రిజిస్ట్రేషన్..వాస్తవాలు ఇవే**

రాజధానిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించలేదని చేస్తున్న ఆరోపణలకు లెక్కలతో సహా సమాధానం ఇచ్చారు. రాజధాని కోసం ఇప్పటివరకూ 30,753 మంది రైతులు 35,017 ఎకరాల భూమి ఇస్తే వాటిలో 30,079 మంది రైతులకు అంటే 97 శాతం మందికి 34,527 ఎకరాల భూమికి సంబంధించి ప్లాట్లు కేటాయింపు అనగా 98.6 శాతం పూర్తయింది. ఇంకా కేవలం 674 మంది రైతులు ఇచ్చిన 489 ఎకరాలకు మాత్రమే ప్లాట్ల కేటాయింపు జరపాల్సి ఉంది. అది కూడా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. కోర్టు కేసులతో 65 మందికి, అసైన్డ్ కేటగిరీ 4 భూములకు సంబంధించిన 45 మందికి, కనీస ప్లాటుకు అర్హత లేకపోవడం వల్ల 324 మందికి, ప్లాట్లు ఇచ్చిన వారు మరణించడం, లంక భూముల రిపోర్ట్ కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉండటం వంటి కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. మరో 59 మందికి చెందిన 140.25 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ నిర్వహ ణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు రైతులకు కేటాయించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా 89.3 శాతం పూర్తయినట్లు చెప్పారు. మొత్తం 30,079 మంది రైతులకు 70,824 ప్లాట్లు కేటాయించగా వాటిలో 63,295 ప్లాట్లు అనగా 89.3 శాతం ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయిందని తెలిపారు. ఇంకా కేవలం 7,529 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. అయితే వివిధ కారణాలతో ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉంది. కోర్టు కేసులతో 186 మందికి చెందిన 312 ప్లాట్లు, పలు రకాల వివాదాలతో 774 మంది రైతులకు చెందిన 1862 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్ లో ఉందని వివరించారు. కేటగిరి 4లో ఉన్న 96 మంది రైతులకు 215 ప్లాట్లు, ఇనాం, దేవదాయ వివాదాలతో 47 మంది రైతులకు చెందిన 63 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు. ఇలా కుటుం బసభ్యుల అంతర్గత సమస్యలు, ఇతర కారణాలతో మాత్రమే రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉందని చెప్పారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ముందుకు రాని చోట్ల తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికీ ఆయా రైతులను ల్యాండ్ పూలింగ్‌కు రావాలని కోరుతున్నామని తెలిపారు. అయితే కొంతమంది కోర్టును ఆశ్రయించారు.. కోర్టు ఎలా నిర్ణయిస్తే దాని ప్రకారం ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

# పెదపాడుకు కొత్త స్కూల్ భవనం

- అడవితల్లి బాటలో హామీ అమలు
- మాట నిలబెట్టుకున్న పవన్‌కళ్యాణ్



ఏలూరు(చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ ఏలూరు జిల్లాలోని పెదపాడు పాఠశాలకు కొత్త భవనం నిర్మించారు. 'అడవితల్లి బాట' కార్యక్ర మ ప్రారంభోత్సవ సమయంలో ఆయన ఇచ్చిన మాట మేరకు పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఏలూరు జిల్లా పెదపాడు పాఠశాలకు సుమారు రూ.17.50 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కొత్త భవనం నిర్మించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణం చేపట్టిన ట్లు అధికారులు తెలిపారు. అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమయంలో స్థానిక ప్రజలకు, విద్యార్థులకు పవన్ పాఠశాల భవనం నిర్మాణంపై హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కొత్త పాఠశాల భవనం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి విద్యార్థులకు అందుబాటులోకి రానుందని అధికారులు ప్రకటించారు. విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన తరగ తి గదులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పాఠశాల కొత్త భవనం నిర్మాణంతో స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపా యాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందిస్తున్నారు.

# తాలీం-ఏ-హునర్‌కు విశేష స్పందన

- 7 వేలకు పైగా దరఖాస్తులు
- ఈ నెల 17న టాలెంట్ టెస్ట్



అమరావతి (చైతన్యరథం): ఏపీ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలీం-ఏ-హునర్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మొత్తం 7 వేల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో టాలెంట్ టెస్ట్‌ను మే 17న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, నంద్యాల, తిరుపతి, అనంతపురం కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు మెసేజ్ వచ్చిన వెంటనే హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్‌తో పాటు సరైన ఐడీ ప్రూఫ్ తీసుకురావాలని, పరీక్ష సమ యానికి గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. తాలీం-ఏ-హునర్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్య కల్పించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా గండి ప్రసన్నాంజనేయ క్షేత్రం

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



కడప(చైతన్యరథం): గండి క్షేత్రంలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. గండి క్షేత్ర జీవనోద్ధరణ, మహాకుంభాభి ్షేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.23.49 కోట్లు, దేవస్థానం నిధుల ద్వారా రూ.4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న దేవస్థాన జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. గండి క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గండి ప్రసన్నాం జనేయ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. గండి క్షేత్రంలో వీరాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, గత వారం రోజులుగా హోమా లు, ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని తెలిపారు. బుధవారం పూర్ణాహుతితో మహాకుంభాభిషేక కార్యక్రమాలు ఘనంగా ముగు స్తాయని చెప్పారు. రాష్ట్రంలోనే గండి ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్రం అత్యంత ప్రాముఖ్యత కలిగిన పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని వివరించారు. రూ.28 కోట్ల వ్యయంతో గండి ప్రస న్నాంజనేయ స్వామి ఆలయ క్షేత్ర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇతిహాసాలు, పురాణాల్లో గండి క్షేత్రానికి విశిష్ట స్థానం ఉందని, ఈ క్షేత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సీజీఎఫ్ నిధుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 706 ఆలయాలకు రూ.832 కోట్లు కేటాయించామని చెప్పారు. ధూపదీప నైవేద్య పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 6170 ఆలయాలకు నెలకు రూ.10 వేల చొప్పున నిధులు అంది స్తున్నామని చెప్పారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.74 కోట్ల వ్యయం చేస్తోందని వివరించారు. గండి క్షేత్రాన్ని రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# 24 గంటల్లోనే వాహనాల రిజిస్ట్రేషన్



**- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త విధానం: మంత్రి మండిపల్లి**

అమరావతి (చైతన్యరథం): ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్ర మే మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేష న్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

# ఇంద్రకీలాద్రిపై హనుమాన్ జయంతి
## వేలాదిగా తరలివచ్చిన భక్తులు



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం నుంచే ఆంజనేయ స్వామికి అభిషేకాలు, నాగవల్లి దళార్చన, ఆకుపూజలు నిర్వహించారు. నాలుగు ప్రధాన వేదికలపై హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఘాట్ రోడ్, ప్రధాన ఆలయం, మెట్ల మార్గం, సీతానగరం ఉపాలయాల్లో వేడుకలు నిర్వహించా రు. ఆంజనేయ స్వామికి వేద పండితులు తమలపాకులతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలకు వేలాది గా భక్తులు తరలివచ్చారు. హనుమ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగింది. వేడుకల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఆలయాల ను రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.

# చిత్తూరులో గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం



చిత్తూరు (చైతన్యరథం): నగరంలో నడివీధి గంగమ్మ జాతర వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వంశ పారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కుటుంబసభ్యులు తొలి పూజ నిర్వహించి.. ఈ జాతర వేడుకలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దంపతులు కూడా ఈ తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జాతర వేడుకల్లో మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పోటెత్తారు. జాతర మంగళ, బుధవారం రెండురోజుల పాటు కొనసాగనుంది. స్థానికులే కాకుండా.. పొరు గు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలి వస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ జాతర నిర్వహించే బజారువీధి, కొంగారెడ్డిపల్లె, మురకంబట్టు, గిరింపేట తదితర ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. గంగమ్మ జాతర జరిగే ప్రాంతాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆరోగ్య పరీక్షలు



మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. నాయకుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి వైద్య బృందం వివిధ రకాల పరీక్షలు చేపట్టింది. నాయకుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఆరో గ్యవంతమైన నాయకత్వమే సమర్థవంతమైన ప్రజాసేవకు పునాది అన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 146 మంది నాయకుల నుంచి మంగళవారం బ్లడ్ శాంపిల్స్ సేకరించి ఆరోగ్య పరీక్షలు పూర్తి చేశారు.

# భూమి కబ్జాకు వైసీపీ నాయకుల యత్నం

- **గ్రీవెన్స్‌లో మార్కాపురం జిల్లా రాయవరం వాసి ఫిర్యాదు**
- **వైన్‌షాపుల పేరుతో భారీ మోసం... కోటి నలభై లక్షలు వసూలు**
- **లోన్ యాప్ ముఠా బరితెగింపు... మార్ఫింగ్ ఫొటోలతో బ్లాక్ మెయిలింగ్**
- **రెడ్ జోన్ సాకుతో భూమి ఆక్రమణకు యత్నం... న్యాయం చేయాలని వినతి**
- **అర్జీలు స్వీకరించిన రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పీతల సుజాత**
- **సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పీతల సుజాత వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

మార్కాపురం జిల్లా రాయవరానికి చెందిన శ్రీనివాసులు అర్జీ... మా గ్రామ పరిధిలోని సర్వే నెం.384/3లో 1.25 సెంట్ల భూమి గత 40 ఏళ్లుగా నా సాగులో ఉంది. దీనికి పట్టా పాస్ పుస్తకం ఇప్పించి, ఆన్‌లైన్ చేయించాలని ఏడాది కాలంగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. కానీ స్థానిక రాజకీయ కారణాలతో పని అవ్వట్లేదు. నాకు తనకు రావలసిన పట్టాను తీసుకోవాలని వైసీపీ నాయకులు చూస్తున్నారు. ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నేను తీసుకున్న అప్పునకు సంబంధించి భారీగా వడ్డీలు వేసి 3 లక్షలకు 30 లక్షలు కట్టాలని నోటీసులు పంపి వేధిస్తోంది. ఆర్థిక ఒత్తిడి తట్టుకోలేక ఎంతో మానసిక వేదన అనుభవిస్తున్నాను. కావున నాయకులపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు.

గుంటూరు జిల్లా పల్లపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అర్జీ... గత 12 ఏళ్లుగా రైస్‌మిల్‌లో బియ్యం కొనుగోలు చేస్తూ పరిచయమైన వంకాయలపాటి రాంబాబు అనే వ్యక్తి నాకు శ్రీకంఠ సాయికిరణ్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. సాయికిరణ్ నాకు వైన్ షాపులు ఇప్పిస్తాడని రాంబాబు నమ్మబలికాడు. రాంబాబు మధ్యవర్తిగా ఉండటంతో నేను అతడి మాటలను నమ్మి పలు దఫాలుగా రూ.1,40,00,000 (కోటీ నలభై లక్షలు) ఆన్‌లైన్ (ట్రాన్సాక్షన్స్), ప్రామిసరీ నోట్ల రూపంలో సాయికిరణ్‌కు ఇచ్చాను. ఈ సొమ్ము కోసం పలుచోట్ల అప్పులు కూడా చేశాను. నాకు అప్పు ఇచ్చిన వారిని డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయగా ఇప్పటివరకు కేవలం రూ.23 లక్షలు మాత్రమే తిరిగి ఇచ్చారు. మిగిలిన కోటి రూపాయలకు పైగా సొమ్ము అడిగితే, "మేము ఇవ్వము, ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. డబ్బుల గురించి పదేపదే అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారు. నేను నివసించే అపార్ట్‌మెంట్ వద్దకు కొత్త వ్యక్తులు వచ్చి వాచ్‌మెన్ ద్వారా నా గురించి ఆరా తీస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు అర్జీలు ఇచ్చాను. కానీ ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదు.

ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం శింగరాయపాలెం గ్రామానికి చెందిన సాయి సుగుణ విజ్ఞప్తి... నేను ఎలాంటి లోన్ తీసుకోకపోయినప్పటికీ కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు వేర్వేరు నెంబర్ల నుంచి కాల్స్ చేస్తూ తీవ్రంగా వేధిస్తున్నారు. లోన్ తీసుకున్నావని అబద్ధం చెబుతూ నా ఫోన్ కాంటాక్ట్స్ సేకరించి నా మిత్రులకు, బంధువులకు అసభ్యకరమైన వీడియోలు పంపిస్తున్నారు. నా ఫొటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి నా కాంటాక్ట్ లిస్టులో ఉన్నవారికి పంపిస్తూ వారిని కూడా డబ్బులు అడుగుతూ నా పరువు తీస్తున్నారు. ఈ వేధింపులతో నా కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం చెన్నెంపల్లి గ్రామానికి చెందిన చెన్నప్పనాయుడు అర్జీ... విజ్ఞప్తి చాపలమడుగు గ్రామ సర్వే నెం.825/(ఎ)లో 2.10 ఎకరాల భూమిని మేము 30.05.2011న బోడా చెన్నవీరమ్మ కుమారులైన వీరప్పనాయుడు, వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు వద్ద నుంచి రూ.2,63,000లకు విక్రయ అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేశాము. 13 ఏళ్లుగా సదరు భూమి మా స్వాధీనంలోనే ఉంది. మేమే సాగు చేసుకుంటున్నాము. అయితే ప్రస్తుతం ఈ భూమి 'రెడ్ జోన్'లో ఉండటంతో దాన్ని సరిచేసి ఆన్‌లైన్ చేయించుకోవాలని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లాము. ఆన్‌లైన్ ప్రక్రియను అడ్డుకుంటూ గతంలో మాకు భూమి అమ్మిన వారిలో ఒకరైన బోడా వీరప్పనాయుడు, అతని అనుచరులు (చిన్న శ్రీను, పెద్ద శ్రీను) నాపై, నా కుటుంబ సభ్యులపై గొడవకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

కర్నూలు జిల్లా నందవరానికి చెందిన మల్లికార్జున గౌడ్ విజ్ఞప్తి... మా గ్రామంలో సర్వే నెం.382లో 3 ఎకరాల భూమి ఉంది. మాకు తాతముత్తాతల కాలం నుంచీ వంశపారంపర్యంగా వస్తున్న ఆస్తి. ప్రస్తుతం ఈ భూమి మా పూర్తి స్వాధీనంలో ఉంది. వ్యవసాయం కూడా చేసుకుంటున్నాము. అయితే రెవెన్యూ రికార్డుల్లో మాకేమాత్రం సంబంధం లేని 'మల్లయ్య' అనే వ్యక్తి పేరు అక్రమంగా నమోదైంది. దీనిపై పలుమార్లు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదు.

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన అమరలింగేశ్వరరావు అర్జీ... మాకు భూమి రికార్డుల ప్రకారం 0.98 సెంట్లు ఉండాలి. కానీ రెవెన్యూ రికార్డులో జరిగిన చిన్న పొరపాటు కారణంగా ప్రస్తుతం 0.92 సెంట్లు మాత్రమే చూపిస్తోంది. అంటే సుమారు 0.06 సెంట్ల భూమి రికార్డుల్లో తగ్గిపోయింది. ఈ తగ్గిన భూమి పొరుగున ఉన్న సరిహద్దుదారుని పొలంలో కలిసిపోయింది. 13 ఏళ్లుగా అర్జీలు ఇస్తున్నా, అధికారుల చుట్టూ తిరుగుతున్నా తహసీల్దారు కార్యాలయం నుంచి ఆశించిన స్పందన లేదు. మండల సర్వేయర్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో భూమిని కొలిచి, రికార్డులలో తప్పు జరిగిందని, భూమి తగ్గిందని నిజనిర్ధారణ చేసినప్పటికీ, సరిహద్దులను నిర్ణయించి న్యాయం చేయడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారు.

మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామానికి చెందిన లింగాల అబ్రహం వినతి... మా కుటుంబానికి సంక్రమించిన భూమి సర్వే నెం.105/2, విస్తీర్ణం 1.58 ఎకరాలు ఉంది. ఈ భూమికి మద్రి సాయికృష్ణ, మద్రి శ్రీనివాసరావు అనే వ్యక్తులు రెవెన్యూ అధికారుల సహకారంతో తప్పుడు పత్రాలు సృష్టించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నకిలీ పాస్ పుస్తకాలు పొందారు. దీనిపై ఆర్డీవో వద్ద అప్పీల్ చేయగా విచారణ జరిపిన అధికారి ఆ నకిలీ పట్టాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది ఆ ఆదేశాలను అమలు చేయట్లేదు.

సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం చిన్న చిగుల్లరేవుకు చెందిన బి.కుల్లయప్ప అర్జీ... మా గ్రామంలోని సర్వే నెం.239-1, 239-2లో మాకు 18.28 ఎకరాల భూమి ఉంది. ఇది మా తాతల కాలం నుంచీ వస్తున్న రిజిస్టర్డ్ భూమి. దీనిపై పూర్తి హక్కులు మా కుటుంబానికే ఉన్నాయి. ఈ భూమి సమస్యపై చిత్రావతి రిజర్వాయర్ కార్యాలయంలో గానీ, స్థానిక కార్యాలయాల్లో గానీ మాకు సరైన సమాధానం లభించట్లేదు. తాడిమర్రి వీఆర్వో రామాంజినేయులు రికార్డుల్లో తప్పులెక్కలు రాస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. డిప్యూటీ తహసీల్దారు శంకర్ కావాలనే అధికారులపై ఒత్తిడి తెస్తూ వారి పని జరగకుండా అడ్డుపడుతున్నారు.

నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లెకు చెందిన కోటిరెడ్డి అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.481/1లో 5.10 ఎకరాల సొంత భూమి ఉంది. మా భూమి రీసెటిల్‌మెంట్ రిజిస్టర్ లో పొరపాటున 'కుంట' అని నమోదైంది. దీంతో 2019వ సంవత్సరంలో అధికారులు దీనిని 22(ఎ) (నిషేధిత భూముల జాబితా)లో చేర్చారు. దీనిపై గతంలో దరఖాస్తు చేసుకోగా అప్పటి తహసీల్దారు, సర్వేయర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అక్కడ ఎటువంటి కుంట లేదని, సాగు భూమి అని ధ్రువీకరిస్తూ రాతపూర్వకమైన నివేదికను ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలకు సమర్పించారు. అయితే క్షేత్రస్థాయి అధికారుల నివేదికను పరిగణ లోకి తీసుకోకుండా నా దరఖాస్తును గతంలో తిరస్కరించారు. దీంతో సొంత భూమిపై ఎటువంటి హక్కులు లేకుండా పోతున్నాయి.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# భక్తులకు మెరుగైన సేవలే ధర్మకర్తల మండలి లక్ష్యం కావాలి : ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తర నియోజకవర్గ పరిధిలోని సీతమ్మధారలో ఉన్న శ్రీ మహాగణపతి, ప్రసన్న వెంకటేశ్వర, శ్రీఅయ్యప్ప, షిర్డీ సాయిబాబా ఆలయాలు అలాగే నక్కవానిపాలెంలోని శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి దేవస్థానాలకు ఇటీవల దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రకటించిన నూతన ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్‌ని లాసన్స్ బే కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి సభ్యులను దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సీతమ్మధారలోని శ్రీ మహా గణపతి, ప్రసన్న వెంకటేశ్వర, శ్రీఅయ్యప్ప, షిర్డీ సాయిబాబా, ఆలయానికి టి.సూర్యప్రకాశ రావు, నక్కవానిపాలెంలోని శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి దేవస్థానానికి కె.వి.వి. గోపాలరాజు ఛైర్మన్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ... ప్రభుత్వం ధర్మకర్తల మండలిపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఆలయాల్లో దూపదీప నైవేద్యాలు, పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఆలయ సంప్రదాయాలు, విధివిధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి సులభంగా దైవ దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక వాతావరణ పరిరక్షణలో ధర్మకర్తల మండలి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఎంపీ శ్రీ భరత్‌ను కలిసిన వారిలో శ్రీ మహాగణపతి ప్రసన్న వెంకటేశ్వర శ్రీ అయ్యప్ప షిర్డీ సాయిబాబా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎం. హరిత, ఎం. శ్రీలక్ష్మి, ఇ. ఆనంద్, జి. ఇందుమతి, ఎ.రాము, జి.ఏ.ఆర్.ఎం. రాజు, జి.కనకలక్ష్మి, బి. గౌరీదేవి, పి. వెంకటరావు, కె.సూర్యకుమారి పాల్గొన్నారు. ఉమా నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు సి.శ్రీనివాసరావు, కె.అనురాధ, వి.లక్ష్మీనారాయణ, కె.రామకృష్ణ, కె.రాజకుమారి, టి.శారద, కె.శ్యామలరావు పాల్గొన్నారు.

# చింతూరులో టీడీపీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**● మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



రంపచోడవరం (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని చింతూరు మండలంలో టీడీపీ అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ కేక్ కట్ చేసి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పార్టీ బలోపేతానికి, కార్యకర్తలలో భరోసా నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. గాజువాక ఎమ్మెల్యేగా ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజలకు సేవ చేయాలని.. భగవంతుడు ఆయనకు పరిపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఒబిలినేని నర్సింహారావు, కో కాస్టర్ ఇన్‌ఛార్జ్ రామారావు, మండల ఉప అధ్యక్షులు కట్ట శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీరామ్, తెలుగు తమ్ముళ్లు పాల్గొని పల్లా శ్రీనివాసరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు.

# 194 కిలోల గంజాయి స్వాధీనం... ముగ్గురు అరెస్టు

అనకాపల్లి (చైతన్యరథం): ఒడిశా నుంచి ఢిల్లీకి తరలిస్తున్న 194 కిలోల గంజాయిని బుచ్చయ్యపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ.. బుచ్చయ్యపేట మండలం గొన్నవానిపాలెం జంక్షన్ వద్ద సోమవారం మధ్యాహ్నం వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వస్తున్న స్కూటీ, ఆ స్కూటీ వెనకే వస్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల్లో 194 కిలోల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితులు గుమ్మాల పేరునాయుడు, మండిపల్లి సత్తిబాబు, గొల్లవిల్లి గణేష్ను అరెస్టు చేశామని.. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటను 24 గంటల్లో నిలబెట్టుకున్న కె.అచ్చెన్నాయుడు

**●ప్రజా సమస్యల పరిష్కారంలో మరోసారి తనదైన ముద్ర వేసిన మంత్రి**

**●సంతబొమ్మాళి ప్రజల దాహార్తికి 24 గంటల్లో పరిష్కారం**



నిమ్మాడ (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారంలో మరోసారి మాట నిలబెట్టుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎప్పుడూ ముందుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరోసారి తన ప్రజా నిబద్ధతను చాటిచెప్పారు. సోమవారం సంతబొమ్మాళి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక బీసీ వీధికి చెందిన మహిళలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఇబ్బందులను ఎంతో సావధానంగా ఆలకించిన మంత్రి వెంటనే స్పందిస్తూ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు అత్యవసర చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి, కేవలం 24 గంటల్లోనే బోర్ వేయించి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఇచ్చిన మాటను ఇంత తక్కువ సమయంలోనే నిలబెట్టుకోవడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కింజరాపు కుటుంబ సంప్రదాయం. ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు తక్షణ స్పందన ఇవ్వడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. మంత్రి చొరవతో తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం లభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల పట్ల ఇంతటి శ్రద్ధ చూపుతున్న మంత్రిని అభినందించారు.

# విశాఖ బైక్ రేసింగ్‌లపై కొరడా... పోలీసుల అదుపులో యువకులు



విశాఖ (చైతన్యరథం): విశాఖపట్నం నగరవాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే వివిధ రకాల కాలుష్యాలలో అతివేగంగా వెళ్లే మోటార్‌సైకిళ్ల వల్ల వెలువడే అధిక శబ్దం ఒక ప్రధాన సమస్యగా నిలుస్తుంది. ముఖ్యంగా బీచ్ రోడ్డులో తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళల్లో కొందరు యువకులు మోటార్‌సైకిల్ రేసింగ్‌కు పాల్పడుతున్నారు. ఇది పట్టణ వాతావరణాన్ని శబ్దంతో కలుషితం చేయడమే కాకుండా, ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదకర పరిస్థితులను కూడా సృష్టిస్తుంది. దీన్ని అరికట్టడానికి, విశాఖపట్నం పోలీసులు ఒక ప్రత్యేక అమలు చర్యను ప్రారంభించారు. చెవులు చిల్లులు పడేలా పెద్ద శబ్దాలతో మోటార్‌సైకిల్ రేసులలో పాల్గొంటూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పలువురు యువకులను విశాఖపట్నం 3 టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యకలాపాలలో పాల్గొన్న ఖరీదైన మోటార్‌సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే యువకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు వెల్లడించారు.

# బిగ్ అలర్ట్... పిడుగులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్

అమరావతి (చైతన్యరథం): వేసవి ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు పడే చాన్స్ ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా రైతులు తమ పంటల ఉత్పత్తులను కాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఏపీలో వర్షాలు దంచికొట్టనున్నాయి. ఉత్తర శ్రీలంక, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే 48గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని విశాఖపట్టణం తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. అలప్పీడనానికి అనుబంధంగా 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఈ కారణంగా కోస్తా జిల్లాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది.

ఏపీ విపత్తు నిర్వహణ శాఖ అంచనా ప్రకారం.. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రెండుమూడు రోజులు ఏపీలో వర్షాలు కురుస్తాయి. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని.. కొన్నిచోట్ల భారీ వర్షాలు కూడా నమోదయ్యే చాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

పిడుగుల సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని, ఉరుములు శబ్దాలు వినిపించిన వెంటనే సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. వర్షాల సమయంలో, ఈదురుగాలుల సమయంలో పాత భవనాలు, భారీ హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల వద్ద, చెట్ల కింద ఉండొద్దని, రైతులు, వ్యవసాయ కూలీలు పొలాల్లో పనిచేస్తున్న సమయంలో ఉరుముల శబ్దాలు వినిపిస్తే వెంటనే సరక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. వర్షాలతో పాటు పలు ప్రాంతాల్లో ఇవాళ అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సోమవారం విజయవాడ తూర్పులో అత్యధికంగా 42.3డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల ఎక్కువగా ఉంటుండటంతో మధ్యాహ్నం సమయంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని, ఒకవేళ బయటకు వెళ్లిన వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరామ్



విశాఖపట్నం (చైతన్యరథం): హనుమాన్ జయంతి వేడుకల అన్నదాన కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పట్టాభి రామ్ పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని శివాజీపాలెం రోడ్‌లోని ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభి రామ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ దీవెనలు, చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, నిర్వాహకులు ఉమ శంకర్, దువ్వి స్వామి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు గుడ్ న్యూస్... రాష్ట్ర సర్కార్ సంచలన నిర్ణయం




అమరావతి (చైతన్యరథం): సమాజంలో దశాబ్దాలుగా వివక్ష, నిరాకరణ, ఉపాధి లేమి మరియు గుర్తింపు సమస్యలతో సతమతమవుతున్న ట్రాన్స్‌జెండర్ వర్గాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొండంత భరోసా ఇచ్చింది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ, వారి సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు'ను ఏర్పాటు చేస్తూ, దానికి ప్రతినిధులను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీఓ ఎంఎస్ నంబర్ 14ను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్-2019', 'రూల్స్-2020' మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ బోర్డు పనిచేస్తుంది. ఈ బోర్డులో వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఆంధ్రా ప్రాంత ప్రతినిధిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్, రాయలసీమ ప్రాంత ప్రతినిధిగా తిరుపతి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులుగా కోటా ప్రేమ్ సాగర్ రాయ్ (తూర్పుగోదావరి), నక్క జీవన్ కుమారి (గుంటూరు), బోను దుర్గ (ప్రకాశం)లను సభ్యులుగా నియమించారు. వీరు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండేళ్ల పాటు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారు.

కుటుంబాల నుంచి వెలివేత, విద్యావకాశాలు కోల్పోవడం, వైద్య సేవల్లో చిన్నచూపు వంటి సమస్యలకు ఈ బోర్డు పరిష్కారం చూపనుంది. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ల సమస్యలను గుర్తించి నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో వివక్ష లేకుండా చూడటం. వీరికి ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, సామాజిక భద్రత కల్పించడంపై బోర్డు కీలక సూచనలు చేస్తుంది. వారి సంక్షేమానికి తీసుకోవల్సిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వెల్ఫేర్ బోర్డు ముఖ్య ఉద్దేశ్యం. దేశవ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ వర్గాల హక్కులపై చర్చ పెరుగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. కుటుంబాల నుంచి వెలివేత, చదువు మధ్యలో ఆగిపోవడం, ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, వైద్య సేవల్లో వివక్ష, గుర్తింపు పత్రాల సమస్యలు వంటి అనేక ఇబ్బందులు ఇప్పటికీ ఈ వర్గాలు ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ద్వారా ట్రాన్స్‌జెండర్ వర్గాల సమస్యలను నేరుగా ప్రభుత్వ వ్యవస్థలో చర్చించే అవకాశం ఏర్పడింది.

# హనుమాన్ జయంతి... నిలువెత్తు బెల్లంతో మంత్రి కందుల తులాభారం



నిడదవోలు (చైతన్యరథం): ఆంజనేయ స్వామి ధైర్యానికి, అచంచలమైన భక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని బుర్రిలంక, కడియపులంక గ్రామాల్లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాలను సందర్శించారు. అనంతరం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి, ముక్కామల గ్రామాల్లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా కడియపులంక గ్రామంలో మంత్రి తన మొక్కును తీర్చుకున్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే స్వామివారికి తులాభారం ఇస్తానని గతంలో మొక్కుకున్నట్లు గుర్తు చేస్తూ, మంగళవారం నిలువెత్తు బెల్లంతో తులాభారం నిర్వహించి స్వామివారికి సమర్పించారు. తన గెలుపు కోసం శ్రమించిన నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

# కాకినాడ టు హిసార్ రెగ్యులర్ సర్వీస్... ప్రారంభించిన ఎంపీ ఉదయ్



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాల కల్పనకు రైల్వే శాఖ కృషి చేస్తున్నట్లు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి హిసార్ వెళ్లే రెగ్యులర్ సర్వీస్ రైలును ఎంపీ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సర్వీసు.. ఒకపై రెగ్యులర్గా నడుస్తుందన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని నూతన సర్వీసులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాకినాడ నుంచి రాజస్థాన్లోని జైపూర్, యూపీలోని వారణాసి, ఢిల్లీకి కూడా ప్రత్యేక రైలు వేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. షిరిడీ వెళ్లే వారికోసం సీట్ల సంఖ్య పెంచనున్నట్లు తెలిపారు. ఈ రైళ్లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గ్యాస్ సిలెండర్ పేలి విజయవాడలో ఒకరు మృతి



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని పటమటలంక ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రత్యూష అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎండల తీవ్రత కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి ఏసీ అవుట్‌డోర్ యూనిట్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం. అనంతరం ఆ మంటలు పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు వ్యాపించడంతో భారీ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్యూష అపార్ట్‌మెంట్ బాల్కనీలో ఏర్పాటు చేసిన ఎయిర్ కండీషనర్ అవుట్‌డోర్ యూనిట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటలు వేగంగా వ్యాపించి సమీపంలో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను అంటుకున్నాయి. మంటలు గ్యాస్ సిలిండర్‌ను తాకడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు బాల్కనీ గోడ పూర్తిగా ధ్వంసమైంది. గోడ రాళ్లు ఎగిరిపడి పక్కన ఉన్న అపార్ట్‌మెంట్ వాసులకు తగిలాయి.

**రాయి తగిలి వ్యక్తి మృతి..**

పేలుడు సమయంలో ఎగిరి వచ్చిన రాయి శ్రీనివాసరావు అనే వ్యక్తి తలకు బలంగా తగిలింది. తీవ్ర గాయాలతో కుప్పకూలిన ఆయనను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమయానికి స్పందించడంతో మరింత పెద్దప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందా?, లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణంలో విచారణ చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశాలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనతో పటమటలంక ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. వేసవి కాలంలో ఎలక్ట్రికల్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఏసీ యూనిట్లు, గ్యాస్ సిలిండర్లను ఆ సమీపంలో ఉంచకుండా జాగ్రత్తపడాలని హెచ్చరిస్తున్నారు.

# శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులుసానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): అష్టాదశ శక్తి పీఠాలలో అత్యంత ప్రముఖమైన అస్సాం రాష్ట్రంలోని గువాహటి నగర సమీప నీలాచల్ పర్వతంపై వెలసిన శ్రీ కామాఖ్య దేవి అమ్మవారిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమ్మోహన్‌నాయుడుతో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది 100% ఉత్తీర్ణతే లక్ష్యం

**●ప్రజావేదికలో....విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష**

**● ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఫలితాలు రావాలి.....**

**●గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వచ్చే ఏడాది 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, సీనియర్ ప్రధాన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని, పాఠశాలల వారీగా ఫలితాలను ఆయన విశ్లేషించారు.

గుడివాడలో మూడు పాఠశాలల్లో 75% లోపు ఉత్తీర్ణత రావడంపై ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రత్యేక తరగతులకు కొంతమంది విద్యార్థులు నిర్లక్ష్యంగా హాజరుకాకపోవడం వల్లే ఫలితాలు తగ్గాయని అధికారులు వివరించారు. ఈ ఏడాది గుడివాడ నియోజకవర్గంలో 86% ఉత్తీర్ణత నమోదు కావడం సంతృప్తికరమైనప్పటికీ, వచ్చే విద్యాసంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే ఉన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న అభివృద్ధి చెందిన మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లాంటి సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిల్లల హాజరు శాతం పెంచడం, లెర్నింగ్ గ్యాప్స్ గుర్తించి వెంటనే పరిష్కరించడం, తల్లిదండ్రులతో నెలవారీ సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

**అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ...** "విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు మనందరి చేతుల్లో ఉందనీ, ఈ ఏడాది 86% ఫలితం బాగానే ఉన్నా, మన లక్ష్యం 100% అవ్వాలన్నారు. అందుకు ప్రతి టీచర్ ఒక విజన్ తో పనిచేయాలనీ, ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు ప్రైవేటు స్కూళ్లలో కూడా లేవన్నారు. సబ్జెక్టుపై పూర్తి పట్టు ఉన్న మన ఉపాధ్యాయులు, ఉచితంగా వస్తున్న పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం గురించి ప్రతి తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పిస్తామన్నారు.

పాఠశాలల్లో ఏ చిన్న ఇబ్బంది వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తాననీ హామీ ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలలను తలదన్నేలా మన ప్రభుత్వ బడుల్లో ఫలితాలు రావాలనీ, దానికి అవసరమైన అన్ని విధాలా మద్దతుగా ఉంటానన్నారు.

## కలిసికట్టుగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

●యువనేత లోకేష్ స్ఫూర్తితో ప్రతి ప్రాంతంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు

●అధికారం ఉంటే పరిష్కారం ప్రతిపక్షమైతే పోరాటమే టిడిపికి తెలుసు

●14వ డివిజన్లో టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గం 14వ డివిజన్‌లో తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని ఎంపీ కేశినేని చిన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ఎంపీ చిన్నికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 14వ డివిజన్ టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఒక కొత్త తరం పాత తరం నాయకులంతా కలిసి కార్యాలయాన్ని ప్రారంభించుట గొప్ప పరిణామం ఎంపీ చిన్ని అన్నారు. యువనేత లోకేష్ నేతృత్వంలో ప్రతి ప్రాంతంలోనూ కార్యాలయం ఏర్పాటు అవ్వడం మంచి విషయమని శివనాథ్ పేర్కొన్నారు.

టీడీపీ నాయకులు అధికార పార్టీలో ఉన్నప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా అదే ప్రతిపక్షంలో ఉంటే పోరాటం చేసే దిశగానే ఉంటారని చిన్ని పేర్కొన్నారు. గత పాలకులు ఎవరు ప్రజల దగ్గరకు వెళ్ళిందే లేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లేని కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి పైనే దృష్టి సాదించాయి అని తెలిపారు. మూడు పార్టీలు కలిసి సమిష్టిగా ముందుకెళ్తున్నాయని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే కూటమి ముందుకు వెళ్తుందని చిన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కర్ణ రమేష్ బాబు, డివిజన్ ఇంచార్జ్ గరికపాటి బద్రి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రత్నం రమేష్, మాజీ కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్, బిజెపి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు, యార్లగడ్డ సందీప్, జనసేన నాయకులు గాదిరెడ్డి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్



వినుకొండ (చైతన్యరథం): హనుమాన్ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో శ్రీ గమిడి ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించుకున్న ఆయన, స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం నూజండ్ల మండలం రవ్వవరం గ్రామంలోని ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి మంగళవారం హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత లక్ష్మి రఘురామయ్య నగర్ 7వ లైన్, నల్లకుంట హౌసింగ్ బోర్డ్ కాలనీ, నల్లపాడు, గుంటూరు ప్రాంతంలో నిర్వహించిన పంచముఖ ఆంజనేయ స్వామి వారి 36వ వార్షికోత్సవ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏటుకూరు హనుమాన్ నగర్ బైపాస్ రోడ్డులో నిర్వహించిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఎమ్మెల్యేని సాదరంగా ఆహ్వానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

## మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణాన్ని పరిశీలించిన తెలంగాణ ఉన్నతాధికారులు



నందిగామ (చైతన్యరథం): నందిగామ మండలం సోమవరం గ్రామంలో నిర్మించిన మ్యాజిక్ డ్రైన్లను తెలంగాణ రాష్ట్ర స్పెషల్ కమిషనర్ పి. శ్రీలక్ష్మి, ఆ రాష్ట్ర ఎస్ఆర్జీఎస్ జాయింట్ కమిషనర్ నరసింహులు, ఏపీ పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ కమిషనర్ సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ.. ఈ గ్రామంలో ఫైనల్ పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించిన మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం బాగుందన్నారు. తక్కువ ఖర్చుతో చేపట్టే ఈ తరహా డ్రైన్లను తెలంగాణలోని పలు జిల్లాల్లో నిర్మిస్తామని చెప్పారు. ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆలోచనను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

## జీజీహెచ్‌లో ఫ్రంట్ డెస్క్ ప్రారంభం : ఎమ్మెల్యే నసీర్

● మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణకు స్పెషల్ వార్డు ఏర్పాటు




గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్‌కు తలదన్నేలా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం స్థానిక గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకటేష్‌తో మహిళ ఉద్యోగుల పిల్లల డేకేర్ వార్డులో ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీజీహెచ్‌లో ప్రతి వార్డును బలోపేతం చేస్తూనే మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ యశస్వి రమణ ఆధ్వర్యంలో రోగుల సౌకర్యార్థం ఫ్రంట్ డెస్క్ ప్రారంభించామని చెప్పారు.. రోగులు ఏ వార్డులో ఉన్నారు? ఎన్ని రోజుల క్రితం అడ్మిట్ అయ్యారు? ఎలాంటి సేవలు పొందుతున్నారు? వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటి? ఏ డాక్టర్ ఆధ్వర్యంలో వైద్యం అందుతుంది వంటి అంశాలన్నింటినీ ఫ్రంట్ డెస్క్ ద్వారా తెలియజేస్తారన్నారు కార్పొరేట్ వైద్యశాలలో మాత్రమే ఉండే ఇలాంటి సేవలను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని చెప్పారు..

**మహిళా ఉద్యోగుల పిల్లల డే కేర్ యూనిట్**

మహిళల పట్ల కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల స్ఫూర్తితో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ యశస్వి రమణ సంకల్పంతో రోటరీ క్లబ్, ఎన్జీవోస్ సహకారంతో శ్రీ చంటి పిల్లల సంరక్షణ తల్లుల శ్రేయస్సు కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకమైన వార్డు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. విధులకు హాజరైన మహిళలు తమ పిల్లల్ని డేకేర్ సెంటర్లో గానీ, ఇతర సంరక్షణ పద్ధతుల్లో ఉంచినప్పటికీ పిల్లల గురించి ఆందోళన చెందుతూనే ఉంటారన్నారు. అలాంటి సమయంలో విధులు నిర్వహించే ప్రదేశంలోనే పిల్లల కేర్ యూనిట్ ఏర్పాటు చేయడం రోగులకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని చెప్పారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల పనులు పూర్తి : మంత్రి నారాయణ

అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపుగా పూర్తయ్యాయని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. అధికారులు, మంత్రుల నివాస భవన నిర్మాణాలు తుది దశలో ఉన్నాయన్నారు. మంగళవారం రాజధాని అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. వారం రోజుల్లో ఎమ్మెల్యే, 20 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలు సాధారణ పరిపాలన (జీఏడీ) శాఖకి అప్పగిస్తామని వివరించారు. ఈ భవనాలకు సంబంధించిన మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయన్నారు. రైతుల్లో 98.6 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని పేర్కొన్నారు. పలు వివాదాల కారణంగా కొన్ని ప్లాట్లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## పార్టీ బలోపేతమే ధ్యేయంగా సైనికుల్లా ముందుకు సాగాలి

●మహానాడు విజయవంతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి : టీడీపీ అధ్యక్షుడు గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ (ఎన్టీఆర్ జిల్లా) కమిటీ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముందు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి గద్దె అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి సేవ చేయడం అంటే జన్మ ధన్యమైనట్లేనని పేర్కొన్నారు. పార్టీ సభ్యులుగా ఉండి జిల్లా కార్యవర్గంలో సేవలందించడం ఒక గొప్ప అదృష్టమని, ప్రతి ఒక్కరూ దానిని బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని సూచించారు. దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంత క్రమశిక్షణతో, త్యాగస్ఫూర్తితో దేశ రక్షణ కోసం పనిచేస్తారో, అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు పనిచేస్తే తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని ఆమె అన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీకి ఉన్న పటిష్టమైన వ్యవస్థే నేడు జాతీయ పార్టీలతో సమానంగా నిలబెట్టిందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు.

**మినీ మహానాడులను విజయవంతం చేయాలి**

ఈ నెల 27, 28, 29 తేదీలలో నెల్లూరులో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు-2026ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే మహత్తర వేదిక అని తెలిపారు. అలాగే రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 18, 19, 20 తేదీలలో నియోజకవర్గ స్థాయి మహానాడులు, 23, 24 తేదీలలో పార్లమెంట్ స్థాయి మినీ మహానాడులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చర్చించి, వాటిని తీర్మానాల రూపంలో రూపొందించి రాష్ట్ర పార్టీకి పంపిస్తామని చెప్పారు.





# వాషింగ్టన్‌లో...
# తెలుగు కళా వైభవం

## అనంత శ్రీరామ్ సాహితీ లహరి... చిన్నారుల నృత్య కేళి
## బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో అంబరాన్నంటిన ఉగాది సంబరాలు



**వాషింగ్టన్:** అమెరికా రాజధాని ప్రాంతం వేదికగా.. బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది పెద్దలు, చిన్నారులు, మహిళల సందడితో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యుగళ గీతాలు, నృత్య ప్రదర్శనలతో పాటు సినీ రచయిత అనంత్‌శ్రీరామ్ సారథ్యంలో 'సంగీతం-సాహిత్యం-హాస్యం' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (GWTCS ) అధ్యక్షుడు రవి అడుసుమిల్లి మాట్లాడుతూ... 'భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ఎన్నటికీ మరచిపోం. ఈ ప్రాంతంలో ప్రవాస తెలుగు వారికి వినోదం, విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వం అందించే లక్ష్యంతో మా సంస్థ పని చేస్తోంది. మన తర్వాత తరం ఏదీ కోల్పోకుండా చూడాల్సిన భాద్యత ఈ తరంపై ఉంది. పాత జ్ఞాపకాలు మరచిపోయినా, వాటిని చెరిపివేసినా, భావి తరాలు మనల్ని క్షమించవు. అందుకే ఈ తరానికి వాటిని అందించటానికి సంప్రదాయబద్ధంగా వీటన్నింటినీ రూపకల్పన చేశాం' అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించారు.

ముఖ్య అతిథిగా హాజరైన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాల ప్రవాస సంస్థగా ఇంతింతై వటుడింతై అన్నట్టు ఎదిగి ఎన్నో ప్రవాస సంఘాలకు బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం ఆదర్శంగా, మూలంగా నిలిచిందన్నారు. గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ మాతృ భూమి, మాతృ భాష రెండు కళ్లుగా భావిస్తూ... ఏ దేశమేగినా మన కట్టు, బొట్టు, మూలాలను మర్చిపోకుండా మన సంస్కృతిని కాపాడుకుంటూ, వృత్తి ఉపాధి, వ్యాపారరీత్యా రాణిస్తున్న ప్రవాస తెలుగు వారందరినీ అభినందించారు. 52 సంవత్సరాల GWTCS ప్రస్థానంలో భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడుతూ విశిష్టమైన పండుగలు, ఇతర వేడుకలు క్రమం తప్పకుండా సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు" అని వారు తెలిపారు.

సాయికాంత రూపొందించిన నృత్యాలు, వివిధ సంగీత పాఠశాలలకు చెందిన చిన్నారుల నాట్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చక్కటి సంగీత, సాహిత్య, హాస్యాన్ని మేళవించి వినోదం అందించిన ప్రముఖ సినీ గేయ రచయిత అనంత్‌శ్రీరామ్ బృందాన్ని ఘనంగా సత్కరించారు. రకరకాల వేషధారణలతో చిన్నారులు నృత్య రీతులతో అన్ని తరాల వారిని ఆకట్టుకున్నారు. ఉగాది పండుగ ఘన సంప్రదాయాన్ని చాటిచెప్పే పలు రకాల తెలుగింటి వంటకాలతో విందు భోజనాలు అందించారు.


పూర్వ అధ్యక్షులు త్రిలోక్ కంతేటి, మన్నే సత్యనారాయణ, సుధా పాలడుగు, కృష్ణ లాం, సంస్థ కార్యవర్గ సభ్యులు సుశాంత్ మన్నే, రాజేష్ కాసరనేని, భానుప్రకాష్ మాగులూరి, శ్రీనివాస్ గంగ, విజయ్ అట్లూరి, యువ సిద్ధార్ధ్ బోయపాటి, పద్మజ బేవర, శ్రీవిద్య సోమ, పావని తదితరులు.. సభికులకు ధన్యవాదాలు తెలిపారు. భాష, సంస్కృతిని కాపాడుకోవడం, కళలను ప్రోత్సహించడం, కళాకారులను సత్కరించడం తెలుగింటి సంప్రదాయమని తెలిపారు.





# 16న టంపా బేలో అన్నమయ్య ఆరాధనోత్సవాలు

**ఫ్లోరిడా:** తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా (TAF), టంపా బే ఆధ్వర్యంలో పదకవితా పితామహుడు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు 618వ జయంతి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 16వ తేదీ శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు టంపాలోని హిందూ టెంపుల్లో ఈ వేడుకలు జరుగుతాయి. అన్నమయ్య సంకీర్తనల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఉచిత ప్రవేశం కల్పించడమే కాకుండా ఉచిత భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశారు.





తేదీ: మే 16, 2026.
సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
వేదిక: Hindu Temple Hall, 5509 Lynn Rd, Tampa, FL 33624.

ఈ కార్యక్రమ నిర్వహణలో బాలా అమరావతి, విజయ పాథరు, శారదా మాంగిపూడి, శేఖర్ యెనమంద్ర, సుభద్రా గణపతిరాజు, ప్రశాంతి ఎర్రమేసెట్టి, అప్పలనాయుడు గర్భాన, సునీత మెడికొండ తదితర TAF కమిటీ సభ్యులు పాల్గొంటున్నారు. టంపా బే పరిసర ప్రాంతాల్లోని తెలుగు వారు, అన్నమయ్య భక్తులు ఆరాధనోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్స్, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# 'తానా' స్వర్ణోత్సవాల వేళ...
## రోడ్ల పరిశుభ్రతకు శ్రీకారం

**అమెరికా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని మహత్తరమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అమెరికాలోని 50 నగరాల్లో 50 రోడ్లను దత్తత తీసుకుని పరిశుభ్రత చర్యలు చేపట్టనున్నారు. సమాజ సేవే మన సంస్కృతి.. పరిశుభ్రమైన పరిసరాలే మన బాధ్యత అనే సంకల్పంతో 'తానా' అడాప్ట్ ఎ స్ట్రీట్ TANA Adopt A Street కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభిస్తోంది. దీనిద్వారా నార్త్ అమెరికా వ్యాప్తంగా 50 నగరాల్లో 50 రహదారులను దత్తత తీసుకుని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యానికి కొత్త దిశ చూపించబోతున్నారు. ఈ నెల 16న ఛార్లెట్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మన వీధి... మన బాధ్యత. మన సేవ... మన సమాజానికి స్ఫూర్తి అన్న నినాదంతో 'తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.




# 31న 'మాటా' ఆధ్వర్యంలో వర్చువల్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం

**అమెరికా:** మన అమెరికా తెలుగు సంఘం (MATA) మెడికల్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉన్నత స్థాయి కంటిన్యూడ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆన్‌లైన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. జూమ్ కాల్ ద్వారా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వైద్య నిపుణులు ప్రసంగిస్తారు. నోబెల్ ప్రైజ్ నామినీ, 150కి పైగా అంతర్జాతీయ పేటెంట్లు కలిగిన డాక్టర్ ఎంఎస్ రెడ్డి ముఖ్య వక్తగా పాల్గొని "అప్లికేషన్ ఆఫ్ ప్రోబయోటిక్స్" అంశంపై ప్రసంగిస్తారు. ప్రముఖ నిపుణుడు డాక్టర్ వి."బాల" బాలసుబ్రమణియన్ హెల్త్‌కేర్ రంగంలో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అప్లికేషన్స్, వాటి నైతికత" గురించి వివరిస్తారు.




తేదీ, సమయం: మే 31 సాయంత్రం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు (EST).
రిజిస్ట్రేషన్: స్టూడెంట్స్‌కు ఉచితం. హెల్త్‌కేర్ ప్రొవైడర్లు, నర్సులు, ఫార్మసిస్ట్‌లకు నామినల్ ఫీజు ఉంటుంది.
క్రెడిట్స్: ఈ ప్రోగ్రాం ద్వారా 2 CME క్రెడిట్స్ పొందే అవకాశం ఉంది.

ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను CME కమిటీ సభ్యులు కళ్యాణి బెల్లంకొండ, డాక్టర్ శాంతి ఎప్పనపల్లి, డాక్టర్ సంధ్య చినాల, డాక్టర్ రాజ్ కటార పర్యవేక్షిస్తున్నారు. ఆసక్తి గలవారు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి లేదా tinyurl.com/OnlineCMEForHCP లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని 'మాటా' ప్రతినిధులు కోరారు. మరిన్ని వివరాలకు +1 732-647-8716 నెంబరులో సంప్రదించాలి.

# బంగారం ఎందుకు కొనొద్దన్నారు?

- విదేశీ మారక ద్రవ్య నిల్వలు కాపాడుకోవడమే లక్ష్యం
- ఏటా మన పసిడి దిగుమతులు 700-900 టన్నులు!
- కిందటి ఏడాది ముడిచమురు, స్వర్ణం, వంట నూనెలు,
- ఎరువుల దిగుమతికే ఏకంగా రూ.23 లక్షల కోట్ల వ్యయం
- భారతదేశ మొత్తం దిగుమతుల బిల్లు రూ.74 లక్షల కోట్లు
- ప్రస్తుతం మన వద్ద ఉన్నది 9-11 నెలలకు సరిపడా నిల్వలే
- అవి వేగంగా కరిగిపోతే ఆర్థిక సంక్షోభంలోకి జారే ముప్పు
- అందుకే దేశ ప్రజలకు ప్రధాని మోదీ పలు సూచనలు



ఢిల్లీ: ఏడాదిపాటు ఎవరూ బంగారం కొనొద్దు..భాగ్యనగరం పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ బంగారం గురించి చేసిన ఈ ప్రకటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా.. గతంలో ఎన్ని సంక్షోభాలు, ఆర్థిక మాంద్యాలు వచ్చినా ఏ ప్రధానీ చేయని విధంగా.. మోదీ చేసిన ఈ సూచన సాధారణమైనది కాదని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బంగారం అనే మాట భారతీయులందరికీ వెంటనే కనెక్ట్ అయ్యే మాట కాబట్టి దాని గురించే అంతా మాట్లాడుకుంటు న్నారు గానీ.. నిజానికి ప్రధాని మోదీ దాంతోపాటు ఇంకా చాలా జాగ్రత్తలే చెప్పారు. వాటన్నింటి సారం ఒక్కటే.. విదేశీ మారక ద్రవ్యాన్ని(ఫారెక్స్ రిజర్వులను) ఆదా చేయడం. ఎందుకు ఆదా చేయాలి? ఎప్పుడూ లేనంత కష్టం ఇప్పుడు ఏమొచ్చింది? అంటే.. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అంతర్జాతీయ విపణిలో ముడిచమురు ధరలు, ఎరువుల ధరలు భారీగా పెరిగాయి. మరోవైపు.. 2-3 ఏళ్లుగా బంగారం ధర సైతం కొత్త రికార్డులు సృష్టిస్తోంది. వీటి దిగుమతికే మన విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అధిక శాతం ఖర్చయిపోయే పరిస్థితి నెలకొంది. 'ట్రేడింగ్ ఎకనమిక్స్' గణాంకాల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టడానికి ముందు మన దేశ ఫారెక్స్ రిజర్వ్స్ 728 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంటే దాదాపు రూ.69.4 లక్షల కోట్లు. కేవలం రెండు నెలల్లో అవి 690.69 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మన దిగుమతుల బిల్లు (ముడిచమురు, బంగారం, మందులు, ఆహారం, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఇతర ఉత్పత్తులు, సేవలు అన్నీ కలిపి) 775 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.73.86 లక్షల కోట్లు). అందులో ముడిచమురు, బంగారం, వంట నూనెలు, ఎరువుల బిల్లే ఏకంగా 240 బిలియన్ డాలర్లకన్నా ఎక్కువ (దాదాపు రూ.22.87 లక్షల కోట్లు). ఇలా దిగుమతులకోసం మనం ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చే కొద్దీ మన ఫారెక్స్ నిల్వలు మరింత వేగంగా కరిగిపోతాయి. అలా కరిగిపోతే ఏమవుతుంది? అంటే.. దేశ ఆర్థిక బలం తగ్గిపోతుంది. డాలర్ విలువ పెరిగిపోయి రూపాయి విలువ తగ్గిపోతుంది. విదేశీ పెట్టుబడుల రాక ఆగిపోయి దేశం సంక్షోభంలోకి వెళ్లిపోతుంది.

**విదేశీ మారక ద్రవ్య నిల్వల పాత్ర కీలకం**

ఒక దేశ పరపతిని నిర్ణయించడంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు ఒక రిపోర్ట్ కార్డులాంటివి. మూడీస్, ఎస్ అండ్ పి, ఫిచ్ వంటి అంతర్జాతీయ సంస్థలు.. ఫారెక్స్ రిజర్వ్స్ ఎక్కువగా ఉన్న దేశాలకు మంచి రేటింగ్ ఇస్తాయి. ఆ రేటింగ్ ఎంత ఎక్కువ ఉంటే అంత తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తాయి. మనం బ్యాంకుల వద్దకు అప్పు కోసం వెళ్తే అవి మన సిబిల్ స్కోర్ ఎంత ఉందో చూసినట్టుగా.. ఒక దేశం విదేశాల నుంచి అప్పు తీసుకోవాలను కుంటే.. ఆయా దేశాలు సదరు దేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత ఉన్నాయనే విషయాన్నే(అంటే రేటింగ్స్‌నే) చూస్తా యి. ఒక దేశ ఫారెక్స్ రిజర్వులు తగ్గిపోతుంటే విదేశీ పెట్టుబడిదారులు ఆ దేశంలో తాము పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసేసుకుంటారు. సాధారణంగా 7-10 నెలలపాటు ముడిచమురు దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉంటే ఆ దేశ పరపతి బాగున్నట్టు. 1991లో మన దేశం వద్ద కేవలం 2 వారాలకు సరిపడా మాత్రమే విదేశీ మారక ద్రవ్య నిల్వలున్నాయి. అందుకే మన బంగారాన్ని లండన్‌కి పంపి తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు మన వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు 9 నుంచి 11 నెలలకు సరిపడా ఉన్నప్పటికీ.. పరిస్థితులు మన చేతుల్లో లేవు. పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో ముగిసే లాగా కనిపించట్లేదు. ముడిచమురు ధరల భారంతో పాటు.. ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగిపోయే ప్రమాదం కనపడుతోంది. అంటే వాటి దిగుమతుల కోసం చేయాల్సిన ఖర్చు మరింతగా పెరిగిపోయి డాలర్ల రిజర్వు అనుకున్నదానికంటే వేగంగా కరిగిపోయే ముప్పుంది. దీనికితోడు.. మనకు వచ్చే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచి వచ్చే రెమిటెన్స్‌లే(అక్కడున్న భారతీయులు మనదేశంలో ఉన్న తమ కుటుంబసభ్యులకు పంపే డబ్బు). యుద్ధం దెబ్బకు అతలాకు తలమైన గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవాళ్లు పంపే డబ్బు తగ్గిపోతోంది. దీనికితోడు.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన ఎగుమతులకు, తద్వారా మనకు రావాల్సిన డాలర్లకు కూడా ఆటంకం కలుగుతోంది. ఒకవైపు మనకు రావాల్సిన విదేశీ మారక ద్రవ్యంలో కోత పడుతుండగా, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు కరిగిపోతున్నాయి.

**బంగారంపైనే ఎందుకు దృష్టి..**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయు లు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24% పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది.

**45 బిలియన్ డాలర్లు ఆదా చేయొచ్చు..**

ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50% మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు.

## దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు

**- త్వరలో కొత్త షెడ్యూల్ విడుదల**
**- పేపర్ లీక్ కేసులో 13 మంది అరెస్ట్**

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఈ నెల 3న నిర్వహించిన నీట్ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. రాజస్థాన్‌లో పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని చీూా తెలిపింది. పేపర్ లీక్ కేసును దర్యాప్తు చేయడానికి సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)కి అప్పగించింది. విద్యార్థులు ఇప్పటికే చీజుజు 2026 కోసం చేసిన రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుందని చీూా తెలిపింది. ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లోనే మళ్లీ పరీక్ష నిర్వ హించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేసింది. కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మ వద్దని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం అధికారిక సమాచారాన్నే అనుసరించాలని సూచించింది.

రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారం లో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కె ట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా.. అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయిన ట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని స్నేహితుడికో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ ప్రశ్నాపత్రం పంచుకున్న ట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక్ అయినట్లు సమాచారం. ఫైనల్ పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరిపోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరలయ్యాయి.

## అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత ప్రమాణస్వీకారం



గువాహటి: అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజ్ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.

### నిలువునా చీలిన ఏఐఏడీఎంకే...

## విజయ్‌కు రెబల్ వర్గం మద్దతు!

చెన్నై: తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి విజయ్ టీవీకే పార్టీ తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, ఏఐఏడీఎంకే నిలువునా చీలిపోయింది. పార్టీ సీనియర్ నేతలు సి.వి.షణ్ముగం, ఎస్.పి.వేలుమణి నేతృత్వంలోని రెబల్ వర్గం ముఖ్యమంత్రి విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది.

**ఈపీఎస్‌పై తిరుగుబాటు**

పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామిపై షణ్ముగం వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రత్యర్థి పార్టీ అయిన డీఎంకే సాయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఈపీఎస్ ప్రయత్నించా రని, ఇది పార్టీ సిద్ధాంతాలకు విరు ద్ధమని వారు ఆరోపించారు. 'మా పార్టీ డీఎంకేని వ్యతిరేకించేందుకే పుట్టింది. 53 ఏళ్లుగా మేము అదే పోరాటం చేస్తున్నాం. డీఎంకేతో కలిస్తే మా పార్టీ అస్తిత్వమే దెబ్బతింటుంది. అందుకే గెలిచిన విజయ్ పార్టీకి మద్ద తు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం' అని షణ్ముగం స్పష్టం చేశారు. 'మేము ఇప్పుడు ఎటువంటి ఎన్నికల ముందున్న కూటమిలో లేము. పార్టీని బలోపేతం చేసుకోవడమే మా లక్ష్యం. అందుకే విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని సి.వి.షణ్ముగం చెప్పా రు. మరోవైపు, పార్టీని విడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నా రంటూ రెబల్ నేతలపై ఈపీఎస్ వర్గం మండిపడు తోంది. తమిళ రాజకీ యాల్లో ఈ ఆధిపత్య పోరు ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

**ఎమ్మెల్యేల బలం:** ఏఐఏడీఎంకేకు ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 30 మంది షణ్ముగం, వేలుమణి వెంటే ఉన్నట్లు సమాచారం. ఇది విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిస్తోంది. విజయ్ నేతృత్వంలోని ఎఖ కూటమికి ఇప్పటికే 120 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. ఇప్పుడు ఏఐఏడీఎంకేకు రెబల్స్ కూడా తోడవడంతో అసెంబ్లీలో ఆయన బలం మరింత పెరగనుంది. మే 13న జరగనున్న ఫ్లోర్ టెస్ట్ (విశ్వాస పరీక్ష) విజయ్‌కు సులభం కానుంది. నటుడు విజయ్ తన రాజకీయ రంగప్రవేశం చేసిన మొదటి ఎన్నికల్లోనే (2026) అద్భుత విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే పూర్తి మెజారిటీకి కొద్దిగా దూరంలో ఉండటంతో, ఇతర పార్టీల మద్దతు కీలకంగా మారింది. ఈ క్రమంలో ఏఐఏడీఎంకేలో వచ్చిన ఈ చీలిక విజయ్‌కు వరంగా మారింది.



# చరిత్ర సృష్టించేందుకు స్పేస్‌ఎక్స్ సిద్ధం

## మరో 200 శాటిలైట్లతో ప్రపంచ రికార్డు

ప్రపంచంలో మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఎలాన్ మస్క్ సంస్థ స్పేస్‌ఎక్స్, అంతరిక్ష చరిత్రలో ఒక అసాధారణ మైలురాయిని అందుకోవడానికి సిద్ధమవుతోంది. 1957లో అంతరిక్ష యుగం ప్రారంభమైన తర్వాత నేటివరకు ప్రపంచంలోని అన్ని దేశాలు కలిపి 15,062 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగా.. ఒక్క స్పేస్‌ఎక్స్ మాత్రమే ఇప్పటికే 14,844 శాటిలైట్లను అంతరిక్షంలోకి ప్రయోగించింది. మరో 200 శాటిలైట్లు పంపిస్తే.. మొత్తం ప్రపంచం ప్రయోగించిన దానికంటే ఎక్కువ ఉపగ్రహాలు ఒక్క సంస్థకు ఉన్న తొలి సందర్భంగా స్పేస్‌ఎక్స్ చరిత్రలో నిలిచిపోతుంది. ఈ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ వ్యవస్థ 'స్టార్‌షిప్' అభివృద్ధి కూడా జోరుగా సాగుతోంది. అయితే స్టార్‌లింక్ ఉపగ్రహాల సంఖ్య పెరగడం ఒకవైపు ప్రయోజనకరంగా ఉన్నా, మరోవైపు బ్లాక్‌హోల్స్, సుదూర గెలాక్సీలపై చేపట్టే పరిశోధనలకు అవరోధంగా మారుతోందని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కక్ష్య రద్దీ, అంతరిక్ష శిథిలాల సమస్య కూడా తీవ్రమవుతోందని వారు హెచ్చరిస్తున్నారు.

కక్ష్యలో ప్రస్తుతం 86 భారతీయ ఉపగ్రహాలు ఉన్నాయి. అయితే వాటిలో పని చేస్తున్నవి 27 మాత్రమే. కమ్యూనికేషన్, నావిగేషన్, భూపరిశీలన, శాస్త్రీయ పరిశోధనవంటి రంగాల్లో ఇస్రో తన ఉపగ్రహ సామర్థ్యాలను క్రమంగా విస్తరిస్తోంది.



# ఇరాన్ విమానాలకు పాక్ ఆతిథ్యం?

### అమెరికా మీడియా సంచలన కథనం

అమెరికా–ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో పాకిస్థాన్ పాత్రపై సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అమెరికా దాడుల నుండి తన వైమానిక ఆస్తులను కాపాడుకోవడానికి ఇరాన్, రావల్పిండిలోని పాక్ సైనిక ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉన్న నూరాఖాన్ ఎయిర్‌బేస్‌లో తన విమానాలను రహస్యంగా నిలిపిందని అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. లాకోడ్ సి–130 హెర్క్యులస్, ఆర్సీ–130వంటి సైనిక విమానాలు అక్కడ ఉన్నాయని వెల్లడించాయి. అఫ్ఘానిస్థాన్‌లో కూడా ఒక ఇరాన్ పౌర విమానం నిలిచిపోయిందని కాబుల్ అధికారులు ధృవీకరించారు. ఇరాన్ తన గగనతలం మూసివేయడంతో అది వెనక్కి వెళ్లలేకపోయిందని వివరించారు. అయితే పాక్ సీనియర్ అధికారి ఈ కథనాలను తిరస్కరించారు. నూరాఖాన్ బేస్ పట్టణ ప్రాంతంలో ఉన్నందున అక్కడ ఇలాంటి రహస్య కార్యకలాపాలు సాధ్యమేకాదని స్పష్టం చేశారు. తాలిబాన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ కూడా అఫ్ఘాన్‌లో ఇరాన్ విమానాలు ఉన్నాయన్న వాదనను తోసిపుచ్చారు. అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం మాత్రం –ఈ ఆరోపణలు నిజమైతే మధ్యవర్తిగా పాకిస్థాన్ పాత్రను తిరిగి అంచనా వేయాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు.

# ముళ్ల తీగలకు మేం భయపడం



### కంచె నిర్మాణంపై బంగ్లాదేశ్ స్పందన

భారత్–బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మాణానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం బీఎస్ఎఫ్‌కు భూమి కేటాయించిన నిర్ణయంపై ఢాకా స్పష్టమైన స్వరంతో స్పందించింది. ముళ్లతీగల వల్ల తమకు ఎలాంటి భయమూ లేదని బంగ్లాదేశ్ విదేశాంగ సలహాదారు ఎంహెచ్ కబీర్ తెలిపారు. తమ జాతీయ ప్రయోజనాలు కాపాడుకోవడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని, అవసరాన్ని బట్టి భారత్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. తమ సంబంధాలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంతోనే ఉంటాయని, పశ్చిమబెంగాల్ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ఇరుదేశాల నాయకత్వం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు నిబద్ధత కలిగి ఉందని కూడా అన్నారు. ఇటు పశ్చిమబెంగాల్‌లో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో కంచె నిర్మించాలన్న ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా తొలి మంత్రివర్గ సమావేశంలోనే బీఎస్ఎఫ్‌కు భూమి కేటాయించే నిర్ణయం తీసుకుంది.

# 9 ఏళ్ల తర్వాత ట్రంప్ చైనాలో..

### కీలక ద్వైపాక్షిక చర్చలకు వేదిక సిద్ధం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం నుండి శుక్రవారం వరకు చైనా పర్యటన చేయనున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు ఆయన బీజింగ్‌కు వస్తున్నారు. 2017 తర్వాత అమెరికా అధ్యక్షుని హోదాలో ట్రంప్ తొలిసారిగా చైనా సందర్శిస్తున్నారు. అంటే 9 ఏళ్ల విరామం తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. ఇరాన్‌తో యుద్ధం, హర్మూజ్ జలసంధి దిగ్బంధనం, ప్రపంచ ఆర్థిక సంక్షోభంవంటి సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. బుధవారం సాయంత్రం బీజింగ్ చేరుకున్న తర్వాత గురు, శుక్రవారాల్లో ట్రంప్ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు కూడా జరుపనున్నారు.

# చైనా ఏజెంట్‌గా వ్యవహరించిన అమెరికా మేయర్

### దోషిత్వం అంగీకరించి రాజీనామా



అమెరికాలో మరో గూఢచర్య కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కాలిఫోర్నియాలోని ఆర్కడియా నగర మేయర్ 58 ఏళ్ల ఐలీన్ వాంగ్‌పై ఎఫ్‌బీఐ.. చైనాకు అక్రమ ఏజెంట్‌గా పని చేశారని అభియోగాలు మోపింది. 2022 ఎన్నికలకు ముందు 'యూఎస్ న్యూస్‌సెంటర్' అనే వార్తా వెబ్‌సైట్ నడుపుతూ చైనా ప్రభుత్వ ఆదేశాల మేరకు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు అనుకూలంగా ప్రచారాలు చేశారని, 2020–2022 మధ్య ఆ సంస్థ ప్రయోజనాల కోసం పని చేశారని ఆరోపించింది. విచారణలో ఐలీన్ ఈ ఆరోపణలను అంగీకరించారు. అదే సమయంలో మేయర్ పదవికి రాజీనామా కూడా సమర్పించారు. నేరం రుజువైతే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముందని తెలుస్తోంది.

# ఇరాన్ రిఫైనరీపై యూఏఈ రహస్య దాడులు?

### - అమెరికా పత్రికల్లో సంచలన వెల్లడి

ఇరాన్–అమెరికా–ఇజ్రాయెల్ సంఘర్షణల నేపథ్యంలో మరో సంచలన కథనం వెలుగులోకి వచ్చింది. పర్షియన్ గల్ఫ్‌లోని లవాన్ ద్వీపంలో ఉన్న ఇరాన్ కీలక చమురు శుద్ధి కేంద్రంపై యూఏఈ పలు దాడులు చేసిందని అమెరికా పత్రికలు కథనాలు ప్రచురించాయి. ఈ దాడుల కారణంగా ఆ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని, కొన్ని నెలలపాటు పూర్తిగా నిష్క్రియంగా మారిందని తెలుస్తోంది. విశేషమేమిటంటే –కాల్పుల విరమణ కోసం ఇరాన్–అమెరికా చర్చలు జరుగుతున్న సమయంలోనే ఈ దాడి జరిగింది. ఇరాన్ ఈ దాడిని ఆ నెలలోనే ధృవీకరించినా, ఎవరు చేశారో వెల్లడించలేదు. తర్వాత అమెరికాకు మిత్ర దేశాలైన యూఏఈ, కువైట్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలైన ఈ సంఘర్షణలో మొత్తం 2,800కు పైగా క్షిపణులు, డ్రోన్లు యూఏఈపై ప్రయోగించబడ్డాయి.

# క్రీడాకారులకు మాతృత్వం అడ్డుకాదు

- **వినేశ్‌కు సాక్షి మాలిక్ మద్దతు**
- **రెజ్లింగ్‌లో రీఎంట్రీ నిరాకరణపై అసంతృప్తి**



ఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్యపై స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ చేస్తోన్న పోరాటానికి ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ మద్దతు గా నిలిచారు. రెజ్లింగ్‌లో రీఎంట్రీ ఇవ్వాలనుకుంటున్న వినేశ్‌కు డబ్ల్యూఎఫ్ఐ అనుమతి నిరాకరించడంపై సాక్షి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గొండాలో జాతీయ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొనకుండా వినేశ్‌పై డబ్ల్యూఎఫ్ఐ అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. రిటైర్‌మెంట్ నిబంధనలు, యాంటీ డోపింగ్ ప్రక్రియలను కారణంగా చూపుతూ వినేశ్ ప్రస్తుతం పోటీలకు అనర్హురాలని డబ్ల్యూఎఫ్ఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సాక్షి మాలిక్ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. వినేశ్‌కు మద్దతుగా నిలిచారు. 'ఇతర దేశాల్లో అథ్లెట్లు తల్లి అయిన తర్వాత కూడా పతకాలు సాధించేలా ఫెడరేషన్లు నిబంధనలను సడలిస్తా యి. కానీ మన దగ్గర మాత్రం వినేశ్ రీఎంట్రీ ఇవ్వకుండా.. ఉద్దేశపూర్వకంగానే పోటీకి రెండురోజుల ముందు కొత్త నిబంధనలను పెట్టి అడ్డుకున్నారు. తల్లి అయిన తర్వాత వినేశ్ తిరిగి రెజ్లింగ్‌లోకి రావాలని అనుకోవడం ప్రశంసించాల్సిన విషయం. మహిళా క్రీడాకారులకు మాతృత్వం తర్వాత మరింత సహకారం అందించాల్సింది పోయి.. ఇలాంటి అడ్డంకులు సృష్టించడం బాధాకరం. ప్రధాని నరేంద్ర మోదీ, క్రీడాశాఖ మంత్రితో పాటు డబ్ల్యూఎఫ్ఐను విజ్ఞప్తి చేస్తున్నా. వినేశ్‌కు ట్రయల్స్ అవకాశం ఇవ్వాలి. ఆమె దేశానికి పతకాలు సాధించి మహిళలు మాతృత్వం తర్వాత కూడా క్రీడల్లో రాణించగలరని నిరూపించాలి' అని సాక్షి మాలిక్ ఆ వీడియోలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రపంచ యాంటీ డోపింగ్ సంస్థ (వాడా) రూల్ 5.6.1 ప్రకారం 2026 జూన్ 26 వరకు వినేశ్ తిరిగి పోటీల్లో పాల్గొనలేదని డబ్ల్యూఎఫ్ఐ స్పష్టం చేసింది. అయితే 2025 జులై 3న ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇచ్చిన లేఖను వినేశ్ బయటపెట్టారు. అందులో 2026 జనవరి 1 నుంచే తాను పోటీలకు అర్హురాలినని పేర్కొన్నట్టు సమా చారం. ఇక 2025 డిసెంబర్‌లో డోపింగ్ టెస్టుకు హాజరు అవ్వ లేదనే అంశంపై కూడా వినేశ్‌కు డబ్ల్యూఎఫ్ఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే ఆ సమయంలో వినేశ్ తన నవజాత శిశువు సంరక్షణతో పాటు హరియాణా అసెంబ్లీ శీతాకాల సమావేశా లకు హాజరవుతున్నానని వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీ రేసులోనే..
## పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
### అదరగొట్టిన అక్షర్, మిల్లర్



ధర్మశాల: ప్రతీ మ్యాచ్‌ను గెలిచి తీరాల్సిన స్థితిలో.. ఢిల్లీ క్యాపిటల్స్ ఉత్కంఠను అధిగమిస్తూ అద్భుత ఆటతీరును కనబర్చింది. సోమవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి ఖాయమనుకున్న దశలో మరో ఓవర్ ఉండగానే భారీ స్కోరును ఛేదించి 3 వికెట్ల తేడాతో గెలిచింది. ప్రస్తుతం 10 పాయింట్లతో ఉన్న ఢిల్లీ మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా గెలిచి ఇతర జట్ల ఫలితాల కోసం ఎదురుచూడాల్సి ఉంటుంది. ఇక ఆరంభంలో జైత్రయాత్ర సాగించిన శ్రేయాస్ సేనకిది వరుసగా నాలుగో ఓటమి. ముందుగా పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 210 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (36 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 59 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (33 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 56), కూపర్ (27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38) రాణించారు. మాధవ్, స్టార్క్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 19 ఓవర్లలో 216/7 స్కోరు చేసి గెలిచింది. కెప్టెన్ అక్షర్ పటేల్ (30 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 56), డేవిడ్ మిల్లర్ (28 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 51) కీలక ఇన్నింగ్స్‌తో ఆదుకున్నారు. చివర్లో అశుతోష్ (10 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 24), మాధవ్ తివారి (8 బం తుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 18 నాటౌట్) చెలరేగారు. అర్ష్‌దీప్, యష్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా మాధవ్ తివారి నిలిచాడు.

## కోహ్లీపై తప్పుడు ఆరోపణలు చేయాలని డబ్బు ఆఫర్ చేశారు: లిజ్‌లాజ్



జర్మనీ: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి సంబంధిం చిన సోషల్ మీడియా వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. జర్మన్ మోడల్, సింగర్ లిజ్‌లాజ్ ఇన్‌స్టా ఫొటోకు కోహ్లీ లైక్ కొట్టిన అంశం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ విషయంపై లిజ్‌లాజ్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. కోహ్లీపై తప్పుడు ఆరోపణలు చేయాలని కొందరు జర్నలిస్టులు తనను సంప్రదించా రని.. అందుకు డబ్బు కూడా ఆఫర్ చేశారని ఆమె వెల్లడించింది. 'కోహ్లీ నా ఫొటోకు లైక్ కొట్టడంతో అనూహ్యంగా నేను సోషల్ మీడియాలో వైరల్ అయ్యాను. ఆ ఘటన తర్వాత పలువురు జర్న లిస్టులు నా దగ్గరికి వచ్చారు. కోహ్లీ గురించి చెడుగా మాట్లాడాల ని, అతడు చేయని పనులపై కూడా ఆరోపణలు చేయాలని కోరారు. నాకు డైరెక్ట్‌గా మెసేజ్‌లు చేస్తున్నట్లు చెప్పమన్నారు. దానికి నాకు భారీగా డబ్బు కూడా ఆఫర్ చేశారు. కానీ నేను అలా ఎందుకు చేస్తాను? విరాట్ అంటే నాకు పిచ్చి అభిమానం. డబ్బు లేదా పాపులారిటీ కోసం అతడి ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశం నాకు లేదు' అని లిజ్‌లాజ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. 'అందుకే కోహ్లీ దేశాన్ని వదిలి వెళ్లాడు' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. జర్మనీకి చెందిన లిజ్‌లాజ్‌కు.. జర్మన్‌తో పాటు డచ్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలపై కూడా పట్టు ఉంది. సైకాలజీలో ఎంఎస్సీ పూర్తి చేసిన ఆమె.. సర్టిఫైడ్ లైఫ్ సేవింగ్ స్విమ్మర్ కూడా. ఫుడ్ వ్లాగింగ్, ట్రావెలింగ్, సాంగ్ రైటింగ్ ఆమె హాబీలు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు, విరాట్ కోహ్లీకి తాను అభిమానిని అంటూ గతంలో లిజ్‌లాజ్ చెప్పిన సంగతి తెలిసిందే.

## యూరోపియన్ టీ20 లీగ్‌లో ద్రవిడ్



డబ్లిన్: రాహుల్ ద్రవిడ్ ఆరంభ యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌లో భాగమయ్యాడు. ఆరు జట్ల ఈ లీగ్‌లో డబ్లిన్ గార్డియన్స్ జట్టును కొనుగోలు చేసినట్టు ద్రవిడ్ సోమవారం ప్రకటించాడు. మార్ష్, మ్యాక్స్‌వెల్‌లాంటి స్టార్లు పోటీపడే ఈటీపీఎల్ ఆగస్టు 26న మొదలవనుంది.

## వినేశ్‌కు నో ఎంట్రీ
### - డబ్ల్యూఎఫ్ఐపై మండిపడ్డ ఫొగట్



గోండా (ఉత్తరప్రదేశ్): స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మధ్య వివాదం చినికి చినికి గాలివానలా మారుతోంది. ఇక్కడ జరుగుతున్న జాతీయ ఓపెన్ ర్యాంకింగ్ రెజ్లింగ్ టోర్నీలో పాల్గొనేందుకు వినేశ్ తన భర్తతో కలిసి సోమవారం ఇక్కడకు చేరుకుంది. అయితే, ఆమెకు అనుమతి దక్కలేదు. పోటీల వెరిఫికేషన్‌కు తన డాక్యుమెంట్లను పరిశీలిం చాలని వినేశ్ కోరినా, అధికారులు నిరాకరించారు. పారిస్ ఒలింపిక్స్ అనంతరం రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన 31 ఏళ్ల వినేశ్..తర్వాత నిర్ణయం మార్చుకుని ఆటలోకి అడుగు పెడుతున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ నిబంధనల ప్రకారం పునరాగమనం చేసే రెజ్లర్ ఆరు నెలల నోటీస్ వ్యవధి పాటించాలని, కానీ వినేశ్ దీన్ని అతిక్రమించిందన్నది డబ్ల్యూఎఫ్ఐ వాదన. ఆ మేరకు వినేశ్ వచ్చే జూన్ 26 వరకు పోటీలలో పాల్గొనకుండా నిషేధం విధిస్తూ ఆమెకు నోటీస్ ఇచ్చింది. తనకు అనుమతి నిరాకరించడంపై వినేశ్ మాట్లాడు తూ రెజ్లింగ్‌లో తన పునరాగమనాన్ని అడ్డుకొనేందుకు ప్రణాళి కాబద్ధమైన కుట్ర జరుగుతోందని ఆరోపించింది. 'నేను మళ్లీ ఆటలోకి రావడం వారికి ఇష్టంలేదు. అందుకే నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఫలితంగా నేను అలసిపోయి నా అంతట నేనే వైదొలగుతాననేది వారి వ్యూహం' అని వినేశ్ ధ్వజమెత్తింది.

# ఐపీఎల్ నయా సంచలనం మాధవ్ తివారీ!

ఢిల్లీ: ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కొత్త యువ హీరో దొరికాడు. పంజాబ్ కింగ్స్‌పై జరిగిన కీలక మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఉత్కంఠ పోరులో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో డీసీ యువ ఆల్‌రౌండర్ మాధవ్ తివారీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిం చాడు. బంతితో రెండు కీలక వికెట్లు తీయడమే కాకుండా.. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి మెరుపు ఇన్నింగ్స్ ఆడా డు. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. అసలు ఇంతకీ ఎవరీ మాధవ్ తివారీ...! పంజాబ్ కింగ్స్‌పై మ్యాచ్‌లో జట్టులోకి యువ ఆల్‌రౌండర్‌ను తీసుకుని డీసీ షాకిచ్చింది. అతడికి ఇదే తొలి ఐపీఎల్ మ్యాచ్. అయితేనేమీ ఆ యువ పేస్ ఆల్‌రౌండర్ ఏ మాత్రం భయం లేకుండా ఉత్తమ ప్రదర్శన చేశాడు. అప్పటికే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని దూకుడుగా ఆడుతున్న పంజాబ్ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్యను మాధవ్ తివారీ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత సూపర్ ఫామ్‌లో ఉన్న కూపర్



కనోలీ(38; 27 బంతు ల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు)ని ఔట్ చేసి.. పంజాబ్ పరుగుల జాతరకు బ్రేక్ వేశాడు.

**బ్యాటింగ్‌లోనూ..**

తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఢిల్లీ ముందు ఉంచింది. ఛేదనలో వరుసగా 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును.. కెప్టెన్ అక్షర్ పటేల్(56), డేవిడ్ మిల్లర్(51) హాఫ్ సెంచరీలతో గట్టెక్కించారు. కీలక దశలో వీరిద్దరూ ఔట్ అవ్వడంతో డీసీకి ఓటమి కాస్త దరి చేరినట్టు అనిపించింది. ఇలాంటి సమయంలో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు మాధవ్ తివారీ. ఎదు ర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదేశాడు. మొత్తంగా రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో 8 బంతుల్లో 18 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అటు బంతితోనూ, ఇటు బ్యాట్‌తోనూ రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. 'నేను 100 శాతం బ్యాటర్, 100 శాతం బౌలర్ అని చెప్పగలను' అంటూ తన మీద తాను పెట్టుకున్న నమ్మకాన్ని బలంగా చెప్పుకొచ్చాడు.

**అసలెవరీ మాధవ్ తివారీ?**

మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ గ్రామానికి చెందిన మాధవ్ తివారీ 2003 సెప్టెంబర్ 28న జన్మించాడు. ఇప్పటివరకు ఫస్ట్‌క్లాస్ లేదా లిస్ట్-ఏ క్రికెట్ ఆడకపోయినా.. ఏజ్ గ్రూప్ టోర్నీలు, దేశవాళీ టీ20ల్లో రాణించి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.40 లక్షలకు కొనుగోలు చేసింది. అదే సీజన్‌లో ముంబై ఇండియ న్స్‌పై వాంఖడేలో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. మాధవ్ మధ్యప్రదేశ్ అండర్-19, అండర్-23 జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2024-25 సీకే నాయుడు ట్రోఫీలో కూడా ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ముంబైపై ఫాలో ఆన్ పరిస్థితుల్లో 83 పరుగులు చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. మధ్యప్రదేశ్ టీ20 లీగ్‌లో భోపాల్ లిపార్డ్స్ తరఫున ఆడి బ్యాట్, బాల్‌తో రాణించాడు. సెమీఫైనల్లో 31 బంతుల్లో 65 పరుగులు చేసి జట్టు ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ప్రదర్శన చూసిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ అతడిని కొనుగోలు చేసింది.

# ‘పెద్ది’లో జగపతిబాబు పాజిటివ్ రోల్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ ప్రమోషన్స్ సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తీస్తున్న చిత్రంలో యాక్షన్‌తోపాటు బలమైన భావోద్వేగాలు ఉంటాయని యూనిట్ చెబుతోంది. చిత్రంలో కీలక మలుపులకు కారణమయ్యే పాత్రల్లో జగపతిబాబు పోషించే ‘అప్పలసూరి’ ఒకటి.


ఈసారి విలన్ కాదు –రామ్‌చరణ్‌కు తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్ హాఫ్‌లో కథను నడిపిస్తూ, ఇంటర్వెల్ సమయంలో హీరోకు ఓ లక్ష్యాన్ని నిర్దేశించే ఎమోషనల్ పాత్రగా అప్పలసూరి సాగుతుందని సమాచారం.





గతంలో ‘రంగస్థలం’లో విలన్‌గా నటించిన జగపతిబాబు, ఈసారి పాజిటివ్ పాత్రలో ప్రేక్షకులను ఎమోషనల్‌గా కట్టిపడేయనున్నారు.

# ‘ది ప్యారడైజ’ రీషూటింగ్ అవాస్తవం




న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపుదిద్దుకుంటున్న యాక్షన్ డ్రామా ‘ది ప్యారడైజ’ ఇప్పటికే తెలుగు సినీ అభిమానుల్లో విపరీతమైన అంచనాలు రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని తొలుత మార్చిలో విడుదల చేయాలని భావించినా, షూటింగ్ ఆలస్యం కారణంగా రిలీజ్ తేదీని ఆగస్టుకు వాయిదా వేశారు. ఇటీవల సినిమాలో కొన్ని సన్నివేశాలు రీషూట్ అవుతున్నాయని సోషల్ మీడియాలో వార్తలు పాకాయి. దీనిపై మేకర్స్ స్పందిస్తూ –ఏ ఒక్క సీన్ కూడా రీషూట్ కాలేదని, షూటింగ్ పూర్తి వేగంతో జరుగుతోందని వెల్లడించారు. అలాంటి పుకార్లు వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్‌గా, మోహన్‌బాబు విలన్‌గా నటిస్తుండగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## పారితోషికం తగ్గించుకుంటున్న రవితేజ



మాస్ మహారాజా రవితేజ గత కొన్నేళ్లుగా బాక్సాఫీసు వద్ద నిరాశ ఎదుర్కొంటున్నారు.వరుస అపజయాల నేపథ్యంలో కెరీర్‌ను గాడిలో పెట్టుకోవాలని ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆ దిశగా పారితోషికం విషయంలో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో రూ.25 కోట్లు తీసుకునే రవితేజ, ఇప్పుడు రూ.15 కోట్లకు తగ్గించుకున్నారని ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోన్న మాట. నిర్మాతలపై అనవసర ఆర్థికభారం వేయకుండా, మంచి కంటెంట్ ద్వారా మళ్లీ విజయ పథంలో నిలవాలన్నది రవి ఆలోచన. ఈ క్రమంలో కథల ఎంపికలోనూ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ‘ఇరుముడి’.. ఇప్పటిదాకా మాస్, కామెడీ, యాక్షన్‌కే పరిమితమైన రవితేజకు సంపూర్ణంగా భిన్నమైన థ్రిల్లర్ ప్రయత్నం. ఈ సినిమా విజయం ఆయన కమ్‌బ్యాక్‌కు నిజమైన తొలి మెట్టుగా మారనుంది.

## విజయ్ నిర్ణయానికి కమల్ అభినందనలు

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలలు, దేవాలయాలు, బస్టాండ్‌ల సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. ఈ చర్య సర్వత్రా ప్రశంసలు అందుకుంది. ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ సోషల్ మీడియా వేదికగా సీఎం విజయ్‌ను అభినందిస్తూ.. ఈ నిర్ణయం తమిళ కుటుంబాల ఆకాంక్షలను గౌరవించిందని పేర్కొన్నారు. మద్యం విక్రయాలు ప్రభుత్వ ప్రధాన విధిగా ఉండకూడదని, కానీ దాని నియంత్రణ మాత్రం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ 717 దుకాణాల మూసివేత మంచి ఆరంభమని, భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచాలని కమల్ కోరారు.



# మే 19 అర్ధరాత్రికే ఎన్టీఆర్-నీల్ గ్లింప్స్!



ఎన్టీఆర్ అభిమానులకు సంతోషకరమైన వార్త వచ్చింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఎన్టీఆర్ బిగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఫస్ట్ గ్లింప్స్ – తారక్ పుట్టినరోజైన మే 20 కాకుండా.. ఒక్కరోజు ముందుగా, అంటే మే 19 అర్ధరాత్రి 12 గంటలకే విడుదలవుతుందని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. కెజీఎఫ్, సలార్ చిత్రాల ద్వారా మాస్ సినిమాకు కొత్త నిర్వచనమిచ్చిన ప్రశాంత్ నీల్, ఇప్పుడు తారక్‌కు ఎలాంటి ఎలివేషన్ కల్పించబోతున్నారోనని అభిమానుల్లో ఆసక్తి నానాటికీ పెరుగుతోంది. ఈ గ్లింప్స్ ద్వారా తారక్ పాత్ర స్వభావం, లుక్, సినిమా నేపథ్యంపై కొంత స్పష్టత వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మే 18న ‘పెద్ది’ ట్రైలర్, మరుసటి రోజే ఈ గ్లింప్స్ రావడంతో మెగా–నందమూరి అభిమానుల మధ్య సోషల్ మీడియా వేడెక్కనుందని ట్రేడ్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం 2027 జూన్ 11న విడుదల కానుంది.

# మళ్లీ మొదలెట్టిన ‘వారణాసి’

రాజమౌళి–మహేష్‌బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న ‘వారణాసి’ తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో మొదలైంది. విరామం తర్వాత మళ్లీ కెమెరా రన్ అవుతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం అలముకుంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్లలో మహేష్ బాబు–ప్రియాంకా చోప్రాపై సన్నివేశాలు పూర్తయిన తర్వాత, యూనిట్ కెన్యా, యూరప్ తదితర విదేశీ లొకేషన్లకు వెళ్లనుంది. రామాయణ నేపథ్యంలో టైమ్ ట్రావెల్ అంశాలతో సాగే ఈ కథ వారణాసి నుండి అంటార్కిటికా వరకు విస్తరించనుందని తెలుస్తోంది. రామాయణ యుద్ధ నేపథ్యంలో 25 నిమిషాల భారీ యాక్షన్ ఎపిసోడ్ రూపొందించేందుకు దాదాపు 60 రోజులు షూటింగ్ జరిగిందని, అది హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో ఉంటుందని సమాచారం. మహేష్‌బాబు ‘రుద్ర’, ప్రియాంకా చోప్రా ‘మందాకిని’, పృథ్వీరాజ్ సుకుమారన్ ‘కుంభ’ పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల మెక్సికోలో జరిగిన అంతర్జాతీయ కార్యక్రమంలో సినిమాను పరిచయం చేసిన నిర్మాత బృందం, త్వరలో ఫ్రాన్స్‌లో కూడా ప్రమోషన్స్ నిర్వహించనుంది. ‘వారణాసి’ 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# 23 ఏళ్ల తర్వాత సూర్య–త్రిష కాంబో

ఆర్.జె. బాలాజీ దర్శకత్వంలో సూర్య–త్రిష జంటగా తెరకెక్కిన ‘వీరభద్రుడు’ 14న విడుదల కానుంది. ముందస్తు వేడుకలో సూర్య మాట్లాడుతూ–“నమ్మకం ఉన్న చోట మ్యాజిక్ తప్పక జరుగుతుంది. ఈచిత్రంపై నాకదే నమ్మకముంది” అన్నారు. దేవత పాత్ర చుట్టూ అల్లిన కథలో తొలిసగం అద్భుతమైన కోర్ట్‌రూమ్ డ్రామాగా, రెండోసగం మాస్ మసాలాగా సాగుతుందని వివరించారు. 23 ఏళ్ల తర్వాత త్రిషతో నటించడం ప్రత్యేకమైన అనుభవమని ఆయన భావోద్వేగంగా చెప్పారు. సూర్య సోదరుడు కార్తి మాట్లాడుతూ – దేవుడు పూనిన ఇలాంటి పాత్రను సూర్య మాత్రమే అద్భుతంగా పోషించగలరని, ఆయన ఏ బాధ్యతైనా అవలీలగా మోయగలిగే నటుడని కొనియాడారు.

తాను ఈ సినిమాను తెలుగులోనే చూడబోతున్నానని కూడా కార్తి పేర్కొన్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రం ఫ్యామిలీ ఆడియన్స్‌కు సంపూర్ణ వినోదం అందిస్తుందని దర్శకుడు బాలాజీ విశ్వాసం వ్యక్తం చేశారు.

